


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 265 | కర్నూలు | ఆదివారం అక్టోబర్ 26 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ

విజయవాడ, అక్టోబరు 25,(శ్రీచక్ర) ఏపీకిపెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు లోకేష్. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ఆస్ట్రేలియా వెళ్లారు. గత ఆరు రోజులుగా దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు. ఆపై ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ ఆంధ్రుల సహకారంతో పెట్టుబడులపై గురి పెట్టారు. ఆస్ట్రేలియాలో ల్యాండ్ అయిన మరుక్షణం అదే పనిలో పడ్డారు లోకేష్. ఆరు రోజుల పర్యటన ముగించుకొని ఈ రాత్రికి ఏపీకి బయలుదేరనున్నారు. చివరి రోజు కావడంతో లోకేష్ బిజీ బిజీగా ఉన్నారు. బ్రిటీష్ మల్టీ నేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ భూప ఆసియా పసిఫిక్ చీఫ్




ఆపరేటింగ్ ఆఫీసర్ బీజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి తదితరులతో మెల్ బోర్న్ లో సమావేశం అయ్యారు. విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు దిగ్గజ ఐటీ సంస్థల పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. అందుకే గ్రావిుణ డిజిటల్ ఆరోగ్య సేవలో కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. దీనిపై బూపా సీఈవో బీజల్ సజ్ పాల్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య బీమా డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్ లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోంలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పకుండా విశాఖ పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని తెలిపారుమంత్రి నారా లోకేష్ ఆరు రోజులపాటు ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం అయింది. ఈనెల 19న మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. గత ఐదు రోజులుగా తన పర్యటనలో దేశంలోని పారిశ్రామికవేత్తలను కలుసుకున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడ దిగ్గజ ఉన్నత విద్యాసంస్థలను సందర్శించారు. విద్యా బోధనతోపాటు మౌలిక వసతుల గురించి అధ్యయనం చేశారు. ఈరోజు సాయంత్రం ఆస్ట్రేలియాలో బయలుదేరి ఏపీ చేరుకోనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల్లో మూడు రోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన సైతం విజయవంతం అయింది.

## వాయుగుండం ఎఫెక్ట్..

### ఏపీలో భారీ వర్షాలు



అమరావతి, అక్టోబరు25(శ్రీచక్ర) : ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 3 గంటలుగా.. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు ప్రఖర్ జైన్.ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ, కి తీవ్ర వాయుగుండంగా.. ఎల్లుండి(సోమవారం) ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు ప్రఖర్ జైన్.ఉత్తర – వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం – కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

## కర్నూల్ బస్సు ప్రమాదంపై వీడిన మిస్టరీ

### బస్సు ప్రమాదంలో షాకింగ్ నిజాలు -19 మంది ప్రాణాలు తీసిన ఒక బైకర్ యాక్సిడెంట్





కర్నూలు, అక్టోబర్ 25 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాలో కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం సమీపంలో అర్ధరాత్రి 2 గంటల సమయంలో పల్సర్ బైక్‌పై తన స్నేహితుడు ఎర్రిస్వామి అలియాస్ నానిని తుగ్గలి గ్రామంలో వదిలేందుకు లక్ష్మీపురం నుండి బయలుదేరిన శివశంకర్. మార్గమధ్యంలో కియా షోరూమ్ వద్ద ఉన్న ఊఖ పెట్రోల్ బంక్‌లో రూ.300 పెట్రోల్ వీరిరువురూ నింపుకున్నారు. కొద్ది దూరం వెళ్ళగానే స్కిడ్ అయి డివైడర్‌ను ఢీ కొట్టిన బైక్. రోడ్డు మీద పడి అక్కడికక్కడే మృతి చెందిన శివశంకర్.. రోడ్డుకు దూరంగా పడి స్వల్ప గాయాలతో బయటపడ్డ వెనక కూర్చున్న నానిరోడ్డు మధ్యలో ఉన్న శివశంకర్ మృతదేహాన్ని పక్కకు లాగిన నాని. అంతలోనే రోడ్డు మధ్యలో పడి ఉన్న బైక్‌ను ఢీ కొట్టి ఈడ్చుకెళ్లిన బస్సు. బస్సు కింద మంటలు రావడంతో భయపడి తన స్వగ్రామం తుగ్గలికి వెళ్ళిపోయిన నాని. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నానిని గుర్తించి, పలు కోణాల్లో విచారించి ప్రమాదం జరిగిన తీరును పోలీసులు వివరించారు.

# ప్రవాసాంధ్రులకు ప్రత్యేక పథకం..



అమరావతి, అక్టోబర్ 25:(శ్రీచక్ర) గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న ప్రవాసాంధ్రులకు భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఓ పథకాన్ని

### దుబాయ్‌లో ప్రారంభించిన సీఎం

తీసుకువచ్చింది. 'ప్రవాసాంధ్ర భరోసా' పేరుతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ( దుబాయ్‌లో ప్రారంభించారు. ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని అందించనుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రాకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల కోసం ఈ పథకం తీసుకొచ్చింది రాష్ట్ర సర్కార్. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి మరిన్ని వివరాల కోసం 24/7 అందుబాటులో ఉండేలా హెల్ప్‌లైన్ నెంబర్ 8632340678, వాట్సాప్ నెంబర్ 8500027678లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకే వీలు కల్పించింది సర్కార్.

## లాలూ, రబ్రీ ప్రభుత్వం వస్తే మళ్లీ ఆటవిక పాలనే : అమిత్ షా



బీహార్ (శ్రీచక్ర) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్ బీజేపీ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన మాటల జోరును పెంచారు. శనివారం ఖగారియా లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన షా.. ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు.ఎన్డీయే సర్కారు బీజేపీని అభివృద్ధిపథంలో నడిపించిందని అమిత్ షా అన్నారు. మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు. లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్డీయేని గెలిపిస్తే అభివృద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు.ఎన్డీయే కూటమి ఐదుగురు పాండవులతో కూడిన కూటమి అని, ఈ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అన్నీ విజయాలేనని షా అన్నారు. ఈ మహాఘట్బంధన్, లఠ్బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని షా ఆరోపించారు. 'వాళ్లు బీహార్‌ను అభివృద్ధి చేస్తారా..?' అని ప్రశ్నించారు. నయాపైసా కూడా అవినీతికి పాల్పడని నరేంద్రమోదీ, నితీశ్‌కుమార్‌లతోనే బీహార్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో కీలక మలుపు

కర్నూలు, అక్టోబరు25 (శ్రీచక్ర) : కర్నూలు జిల్లా లోని కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో వేమూరి కావేరి సంస్థకి చెందిన ప్రైవేట్‌ట్రావెల్స్ ఏసీ బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు మృతిచెందారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే ఈ బస్సు ప్రమాదం లో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. బైక్, బస్సు ప్రమాదం వేర్వేరు ఘటనలుగా కర్నూలు జిల్లా పోలీసులు గుర్తించారు.ఈ బస్సుని ఢీకొనడానికి ముందే శివశంకర్ బైక్‌కి ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బైక్‌పై శివశంకర్, ఎర్రిస్వామి అనే ఇద్దరు వ్యక్తులు ప్రయాణించారని పోలీసులు గుర్తించారు. రెయిలింగ్‌ను ఢీకొట్టి శివశంకర్ బైక్‌తో సహా రోడ్డుపై పడ్డారని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రగాయాలతో స్పాట్‌లోనే శివశంకర్ మృతిచెందాడని తెలిపారు. ఈక్రమంలో శివశంకర్ బైక్‌ను పక్కకు లాగడానికి ఎర్రిస్వామి ప్రయత్నించాడని వివరించారు.అదే సమయంలో బైక్‌ను కావేరి బస్సు ఢీకొట్టిందని చెప్పుకొచ్చారు. బైక్‌ను కావేరి బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు వ్యాపించాయని తెలిపారు. మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఈ బస్సు దగ్ధమైందని వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎర్రిస్వామి స్వల్పగాయాలతో తప్పించుకున్నాడని అన్నారు. ఎర్రిస్వామి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు జిల్లా పోలీసులు పేర్కొన్నారు.

## వారి విమర్శలను గట్టిగా తిప్పికొడతాం: కూటమి నేతలు



అమరావతి, అక్టోబర్ 25(శ్రీచక్ర) : ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా ఈ భేటీ జరిగింది. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమిష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలని కూటమి నేతలు నిర్ణయించారు.సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు చెప్పారు. జగన్ మోహన్ రెడ్డికి అసలు డేటా సెంటర్ అంటే ఏమిటో తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జగన్‌కు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని.. పనికి రాని బ్రాండ్‌లు అమ్మిన ఘనత జగన్ దే అంటూ దుయ్యబట్టారు. ఏపీ సురక్ష యాప్‌ను ఇప్పటి వరకు రెండున్నర లక్షల మంది వాడుతున్నారని తెలిపారు. ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు.తిరువూరు ఘటనపై స్పందిస్తూ.. కుటుంబంలో చిన్న చిన్న గొడవలు రావడం సహజమన్నారు. అయినా ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చూస్తున్నారని తెలిపారు. ఈరోజు జిల్లా అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నిన్న కర్నూలులో జరిగిన బస్సు దుర్ఘటన చాలా దురదృష్టకరమని మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## మూసాపేటలో అగ్ని ప్రమాదం..

### గోడౌన్ ఆక్టివిటీస్‌పై ఆరా..

హైదరాబాద్:(శ్రీచక్ర) మూసాపేటలోని ఇన్లాండ్ కంటైనర్ డిపోలో ఇవాళ(శనివారం) అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. దీనిపై మేడ్చల్ డీఎఫ్ఓ శ్రీనివాస్ ఝఔతో మాట్లాడారు. ఉదయం 8:45 నిమిషాలకు అగ్నిప్రమాదంపై కంట్రోల్ రూమ్‌కు కాల్ వచ్చిందని తెలిపారు. వెంటనే వివిధ ప్రాంతాలకు చెందిన ఆరు ఫైరింజన్లు ఘటన స్థలికి చేరుకున్నాయని చెప్పుకొచ్చారు. ఆరు ఫైర్ వాహనాలు, నలభై మంది ఫైర్ ఫైటర్స్ రెండు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేశామని స్పష్టం చేశారు. సకాలంలో స్పందించడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్ల లేదని అన్నారు. గోడౌన్ ఆక్టివిటీస్‌పై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.గోడౌన్‌లో సీజ్ చేసిన లిక్కర్‌తో పాటు, మెటీరియల్ కూడా ఉందని డీఎఫ్ఓ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం !

బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్–నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్టాల్లో్ర ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహానీ పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్‌ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్దారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి.

# సార్వా వరిపంటకు అపార నష్టం

**–కుదేలైన రైతన్న నియోజకవర్గంలో 2056 ఎకరాల్లో నేలనంటిన వరిచేలు**

**చేతికొచ్చే కొద్ది రోజుల్లోనే కరుణించని వరుణుడు**

**అయోమయంలో వరి పండించిన రైతులు**

**వరి పంటకు పాలు పోసుకునే దశే కీలకం**

**ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి**







రామచంద్రపురం, అక్టోబర్ 25( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు సార్వా రైతాంగం అపార నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొనడంతో రైతాంగం కుదేలైన పరిస్థితి ఏర్పడింది.రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు,కె.గంగవరం, రామచంద్రపురం మండలాల్లో మొత్తం 53117 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేసారు.ఇందులో గత ఐదురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం నాటికి సుమారు 2056 ఎకరాల్లో వరిచేలు పడిపోయి నేలనంటాయి దీంతో కొద్దిరోజుల్లోనే చేతికొస్తాదని సంబర పడ్డ రైతుల ఆశలపై అకాల వర్షాల రూపంలో రైతులు ఆశలు అడిఆశలై రైతులుకుదేలై అయోమయంలో పడ్డారు.ఈసందర్భంగా వివిధ దశల్లో ఉన్న సార్వ వరి పంటకు తీసుకోవలసిన జాగ్రత్తలను రామచంద్రాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బి .నాగ కుమార్ రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు.రామచంద్రాపురం నియోజకవర్గం పరిధిలో రామచంద్రాపురం మండలంలో 18450 ఎకరాల వరి పంట సాగు చేయగా దానిలో 660 ఎకరాలు వరి చేను అధిక వర్షాలకు పడి పోయి నేలనంటింది. ప్రస్తుతం వరి పంట పూత దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉన్న తరుణంలో ఇలా జరగడం రైతన్నలకు తీరని నష్టం కలిగించింది.కె. గంగవరం మండలంలో 15864 ఎకరాలలో వరి సాగు చేయగా ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు, గాలులకు 951 ఎకరాలలో వరి చేను పడి పోయింది.అలాగే కాజులూరు మండలంలో 18802 ఎకరాలలో వరి సాగు చేయగా 445 ఎకరాలలో వరిచేను అధిక వర్షాలకు పడిపోయి నేలనంటింది. వరి చేను పూత దశ నుంచి పాలు పోసుకునే దశలలో ఉన్న పరిస్థితిలోపిగులు పొట్ట , పూత దశలలో పైరు ఒకటి నుండి రెండు రోజుల కన్నా ఎక్కువ రోజులు నీట మునిగిన పూర్తిగా బయటకు రాకపోవడం, పుష్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు , రంగు మారిన గింజలు ఏర్పడి రైతు నష్టాన్ని చవిచూల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఇంతటితో వర్షాలు ఆగితే సరే కాని ఈనెల 26 నుంచి 29 వరకూ నాలుగు రోజులు పాటు మరో తుఫాను వెంటాడుతోందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడం రైతుల్లో మరింత ఆందోళనకు గురవుతున్నారు.ఇలా నివారణ చర్యలు చేపట్టాలి: ఎంబిఎ నాగ కుమార్.వరి పంటకు పాలు పోసుకునే దశే కీలకం వరి ఎంత ఏపుగా పెరిగినా ముఖ్యంగా వరిపంటకు పాలు పోసుకునే దశే కీలకంగా చెప్పవచ్చు ,ఈ దశలో రెండు నుంచి మూడు రోజుల కన్న ఎక్కువరోజులు నీట మునిగితే కంకి పూర్తిగా బయటకు రాకపోవడం, పుష్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు మరియు రంగు మారిన గింజలు ఏర్పడతాయని గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజం లేదా రెండు గ్రాములు కార్బండిజం + మాంకోజేబ్ లేదా 1 ఎంఎల్ ప్రో పికొనజోల్ పిచికారి చేయాలని రామచంద్రపురం ఎడిఎ నాగ్ కుమార్ రైతులకు సూచించారు.అలాగే గింజ గట్టి పడే దశ నుండి కోత దశలో చేను పడిపోకుండా ఉండి, నిద్రావస్థ కలిగిన రకాలలో నష్టం తక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిద్రావస్థ లేని బిపిటి –5204 వంటి రకాలు నీట మునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నిద్రావస్థ ఉన్న రకాలలో కూడా చేను పడిపోయి ఎక్కువ రోజులు నీట మునిగినట్లయితే గింజలలో నిద్రావస్థ తొలగి చేను పైనే మొలక వచ్చే అవకాశం ఉన్నదన్నారు. దీని నివారణకు 5శాతం ఉప్పు ద్రావణాలను చేనుపై పిచ్చకారి చేయాలని,గింజ తోడుకొని లేదా గట్టిపడే దశలో వెన్నుయొక్క బరువు వల్ల పిండి పదార్థం గింజలకు సరిగా చేరక గింజ బరువు తగ్గడం లేదా తాలు గింజలు ఏర్పడడం జరిగి తద్వారా దిగుబడి తగ్గే అవకాశం ఉన్నారన్నారు. దీనితో పాటు పడిపోయిన చేల నుండి వచ్చే దాన్యం రంగు మారి మిల్లింగ్ సమయంలో విరిగిపోయి, బియ్యం పై మచ్చ వచ్చే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. పడిపోయిన చేలలో యంత్రాలతో కోత కోయ్యడాని ఎక్కువ సమయం పట్టడం వల్ల కోత ఖర్చు కూడా పెరిగిపో నష్ట నివారణకు పడిపోయిన చేలలో వీలైనంత తొందరగా దుబ్బులన నిలబెట్టి కట్టలుగా కట్టి చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఏది ఏమైనా రైతులకు చేతికొచ్చే కొద్దిపాటి రోజుల్లోనే ఇలా అకాల వర్షాల ప్రభావంతో ప్రతి సారి నష్టం కలిగించడంతో రైతన్నలు ఎప్పటికప్పుడు ఆర్థికంగా ఇబ్బందుల్లో పడాల్సిన పరిస్థితి వెంటాడుతూనే ఉన్నాయి.ప్రభుత్వం ఈవిషయంలో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రత్యామ్నాయంగా భర్తీ చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

# వివర్స్ కాలనీ మైదాణంలోని చిరు వ్యాపారికుల షెడ్లు తొలగించడంపై, వైసీపీ ఇన్చార్జి బుట్టా రేణుక పరమర్శ,





ఎమ్మిగనూరు, అక్టోబర్, 25( శ్రీ చక్ర):–ఎమ్మిగనూరు పట్టణంలోని వివర్స్ కాలనీ మైదానంలో వైడబ్ల్యుసిఎస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన వ్యాపార షెడ్లను మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించడంపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు కోర్టు ఉత్తర్వులున్నాయని చెబుతున్నప్పటికీ, ఆ ఉత్తర్వుల ప్రకారం చట్టబద్ధంగా ముందుగా వ్యాపారికులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారికి సరైన సమయం కూడా కేటాయించకుండా చిరు వ్యాపారికుల సమక్షంలోనే చర్యలు తీసుకోవడం తప్పనిసరిగా ఉండాలని వైసిపి ఇన్చార్జ్ బుట్టా రేణుక సూచించారు. కానీ అవేవీ పట్టించుకోకుండా రాత్రికి రాత్రే షెడ్లను తొలగించడం వల్ల అనేక మంది చిరు వ్యాపారికులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చిరు వ్యాపారికులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.వారిలో అనేక కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని తెలిపారు.చిరు వ్యాపారికుల షెడ్లను రాత్రికి రాత్రే ప్రమాదకరంగా కూల్చడంతో తమ కూరగాయలు, వంట సామాగ్రి, డబ్బులు కూడా కోల్పోయామని వ్యాపారులు తీవ్రంగా నష్టపోయామని వ్యాపారికులు వైసిపి ఇన్చార్జ్ బుట్టా రేణుకకు తెలిపారు. బాధిత చిరు వ్యాపారికులతో మాట్లాడే మాట్లాడి వారి పరిస్థితినీ, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.మీకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని నేను ఎల్లవేళలా అండగా ఉంటానని చిరు వ్యాపారికులకు భరోసా కల్పించారు.మున్సిపల్ అధికారులు తక్షణమే నష్టపోయిన చిరు వ్యాపారికులకు వ్యాపారం చేసుకునేందుకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని, జరిగిన ఆర్థిక నష్టాన్ని వారికి అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుట్టా రేణుక మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి మాట్లాడుతూ పేద వ్యాపారులకు మున్సిపల్ పరిధిలోనే మరొకచోట అనుకూలమైన స్థలం బాధితులకు చూపాలని,అలాగే ఆర్థికంగా నష్టపోయిన వారికి తగిన నష్ట పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. బాధితులను పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్ ,నియోజకవర్గ స్థాయి నాయకులు కేఆర్.మురహరి రెడ్డి,జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్ ,జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ తదితర వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు అందిస్తాం

**టిడ్కోలో మరో 976 మందికి గృహాల కేటాయింపుకు చర్యలు**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, అక్టోబర్ 25 (శ్రీచక్ర): నగరంలో అర్హత కలిగిన టిడ్కో లబ్ధిదారులకు 976 గృహాలను నవంబర్ నెలలో కేటాయించేందుకు వేగవంతమైన చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన జగన్నాథగట్టు ప్రాంతంలోని టిడ్కో గృహాల మరమ్మత్తులు, మౌలిక వసతుల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ ఆదేశాల మేరకు ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా అన్ని చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మంత్రులు ఇటీవల చేసిన టిడ్కో గృహాల సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను నవంబర్ నాటికి పూర్తిగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.కొత్తగా 976 మంది లబ్ధిదారులకు గృహాల కేటాయింపుకు సంబంధించిన మరమ్మత్తులు, మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు 419 మందికి రుణాలు మంజూరైనట్లు పేర్కొంటూ, మిగిలిన లబ్ధిదారుల రుణాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని టిడ్కో అధికారి పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డిలకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.మిగిలిన లబ్ధిదారుల కోసం త్వరలో బ్యాంకర్లతో రుణ మేళ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పూర్తయిన గృహాలను స్వాధీనం చేసు?వాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌ఛార్జ్ ఎస్.ఇ. శేషసాయి, ఎం.ఇ. మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత తుఫాన్ పట్ల డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:రామచంద్రపురం ఆర్డీవో అఖిల



రామచంద్రపురం, అక్టోబర్ 25 (శ్రీచక్ర)ప్రకృతి వైపరీత్యాలరీత్యా రానున్న మంత తుఫాను పట్ల రామచంద్రపురం డివిజన్ పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు.ఈమేరకు శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలియజేసారు భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈనెల 27, 28, 29 తేదీలలో కోనసీమ జిల్లాలో తుఫాను ప్రభావం ఉంటుందని అదేవిధంగా స్థానికంగా తీరాన్ని దాటి అవకాశాలు కూడా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాను ప్రభావం హెచ్చరికలు తుఫాను ఎదుర్కొనే సన్నద్ధత చర్యలపై జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులతో సమీక్షించారు. రామచంద్రపురం డివిజన్ లో భారీ వర్షాలు,తుఫాను కారణంగా జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్నీ మండలము ల లోని 24 గంటలు అప్రమత్తంగా ఉండు నిమిత్తం 23.వతేది నుండి 30.వతేది వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో అఖిల తెలియజేశారు. తుఫాను ప్రభావంతో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంప్రదించి పరిష్కార మార్గాలు పొందాలన్నారు.రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో, కంట్రోల్ రూమ్ ఫోను నెంబరు (08857 ? 2451 66) .తెలియచేసి సహాయం పొందిన వచ్చునని పేర్కొన్నారు.

## మెడికల్ కళాశాలల పిపీపీ విధానంపై వైసీపీ ఎమ్మెల్యే తాడిపర్తి వ్యాఖ్యలు అర్ధ రహితం

**కాలేజీల పిపిపి విధానంపై చర్చకు సిద్ధం**

**వైసిపికి సవాల్ విసిరిన బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి**



మార్కాపురం అక్టోబర్ 25 శ్రీచక్రమార్కాపురంఅమరావతి.రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ పేరుతో కొన్ని సంస్థలకు దోచిపెట్టేందుకే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మెడికల్ కాలేజీలను రాష్ట్రంలో ఆర్భాటంగా శంకుస్థాపన చేయడం జరిగిందే తప్ప నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో ఎక్కడ జరగలేదనే విషయాన్ని వైసిపి నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. అసంపూర్తిగా నిర్మాణ దశలో నిలిచిపోయిన మెడికల్ కాలేజీలను పూర్తిచేసి వైద్య విద్యను మరింత సరళతరం చేసి విద్యార్థులకు అందించాలన్న సదుద్దేశంతో ఎన్డీఏ కూటమి దృఢ నిశ్చయంతోముందుకువెళుతుందని అన్నారు. గత ప్రభుత్వం అవలంబించిన అస్థవ్యస్థ విధానాల ఫలితంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని అన్నారు. అయినప్పటికీ ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దూరదృష్టితో దాన్ని అధిగమిస్తూ, మరోవైపు నిర్మాణ దశలోనే మెడికల్ కాలేజీలు నిలచిపోకుండా, వాటిని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొనివచ్చేందుకుశ్రమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు సంబంధించిన వైసిపి చేస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఒక డ్రామా అని ఆయన కొట్టిపడేశారు. వైసీపీని రాష్ట్ర ప్రజలు మరచిపోతున్నారని, దీంతో దిక్కు తోచని జగన్ గుర్తింపు కోసం ఇలాంటి ట్రిక్స్ ప్లే చేస్తున్నారని, అయినప్పటికీ ప్రజలు ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరని అన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి విధానంపై ఎక్కడైనా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇందుకు మీరు సిద్ధమేనా అని ? బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వైసీపీకి సవాల్ విసిరారు.

## బస్సు ప్రమాద ఘటన తనను తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సెయ్యద్ గౌస్ మొహిద్దిన్ ఔనీ



మార్కాపురం అక్టోబర్ 25 శ్రీ చక్రమార్కాపురం కర్నూలు జిల్లా చిన్న టేకూరు గ్రామ సమీపంలో జరిగిన బస్సు అగ్నిప్రమాదం చాలా దురదృష్టకరమని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి గౌసమోయుద్దీన్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ప్రాణాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాననివారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు చనిపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వైఎస్ఆర్ సీపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు వర్ధంతి సందర్భంగాబ్లడ్ ఛాంపియన్ నిర్వహించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు




మార్కాపురం అక్టోబర్ 25 శ్రీ చక్ర మార్కాపురం వారు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వర్ధంతి సందర్భముగా బ్లడ్ క్యాంపెయిన్ నిర్వహించడము జరిగినది, ఈ కార్యక్రమము నకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, జోన్ చైర్ పర్సన్ -1,:చినమనగొండ శివకుమార్, జోన్ చైర్ పర్సన్-2,: కందూరి రవికుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్: రావూరి ఆంజనేయులు(పవన్), వీడియో గ్రాఫర్ : లింగం మనీష్, మరి కొంతమంది పుర ప్రముఖులు, మెడికల్ సిబ్బంది పాల్గొనడము జరిగినది, ఈ కార్యక్రమమునకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునకమిటీవారుధన్యవాదములుతెలియజేయడము జరిగినది

## జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడం పై అవగాహన కార్యక్రమం...మానసిక వైద్య నిపుణులు నారాయణ లావణ్యం



మార్కాపురం అక్టోబర్ 25 శ్రీ చక్ర మార్కాపురం మండల వరిధిలోని రాయవరం గ్రామం నందు గల కేజీబీవీ పాఠశాల నందు సర్వ శిక్ష అభియాన్ వారి మానసిక నిపుణులు లావణ్య ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన అనేక విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలతో ఎలా మెలగాలి,ఎవరైనా అపరిచితులు వల్ల కలిగే అనర్థాలను వివరించారు.. అటువంటి వ్యక్తులపై ఎలా మెలగాలి,ఎవరు మంచి వారు, చెడ్డ వారు అని గమనించుకోవాలని తెలిపారు..భవిష్యత్తు కార్యాచరణ మొదలగు వాటి గురించి వివరించడం జరిగింది. అలాగే డెట్టోల్ స్వచ్ఛ సంఘటన్ లక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఎటువంటి మెలకువలు పాటించాలి, బ్యాడ్ హాబ్బిట్స్,గుడ్ హాబ్బిట్స్ గురించి వివరించడం జరిగింది.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలలో ఆలోచనా ధోరణి పెరుగుతుంది అని తెలిపారు..ఇక్కడ చేపట్టడం చాలా మంచి పరిణామమని కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి హర్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ద్రాక్షారామ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో అపశృతి







రామచంద్రపురం, అక్టోబర్ 25( శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అపశృతి చోటుచేసుకుంది.కార్తీక మాసం పురస్కరించుకుని సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆలయంలో పనిచేసే ద్రాక్షారామకు చెందిన దొంగ భీమన్న శనివారం ఆలయానికి ఉత్తరాన గల గార్డెన్ లో గడ్డి మిషన్ తో గడ్డిని కోస్తున్న క్రమంలో విద్యుత్ ప్రమాదానికి లోనై మృతి చెందాడు. దీంతో ఆలయ సిబ్బంది గుర్తించి ద్రాక్షారామం పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటీన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ద్రాక్షారామ ఎస్ఐ ఎం .లక్ష్మణ్ ప్రాథమిక అంచనా కోసం సంఘటన స్థలాన్ని పరిశీలించారుసాంప్రోక్షణ అనంతరం యధావిధిగా భక్తులకు దర్శనం.ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో గల ఉత్తర గార్డెన్ లో అనుకోకుండా జరిగిన దుర్ఘటనకు సంబంధించి ఆలయాన్ని తాత్కాలికంగా కొన్ని గంటల పాటు మూసివేశారు.మార్తవ వైదిక మార్తవ ఆగమనాన్ని అనుసరించి సంఘటనకు ప్రాయశ్చిత్తంగా మహా సాంప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టి నిర్వహించారు.అలాగే మద్యాన్న స్వామి వారికి నివేదన అనంతరం 3గంటల నుండి దేవస్థానంలో శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దర్శనం యధావిధిగా కొనసాగించారు.ఈవిషయాన్ని దేవాలయ కార్యనిర్వహణాధికాణి అల్లు దుర్గాభవాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గొల్లపాలెం- కుయ్యేరు రహదారి విషయం సిఎం దృష్టికి

**దుబాయ్ లో సిఎం చంద్రబాబుని కలిసి వినతిపత్రం అందజేసిన నాగేంద్ర**







కాజులూరు, అక్టోబర్ 25( శ్రీచక్ర) గొల్లపాలెం- కుయ్యేరు రోడ్డుకు సంబంధించిన సమస్యపై బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు ఎన్నారై నాగేంద్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఒక వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నాగేంద్ర శనివారం విషయాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణం తలపెట్టిన గొల్లపాలెం- కుయ్యేరు రహదారి నేటికీ నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో దుబాయ్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి నాగేంద్ర ఈ రహదారి విషయం తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ రహదారి విషయంలో నేను సైతం అంటూ స్వయంగా ముందడుగు వేసి ఏకంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన డాక్టర్ బి.ఆర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజుల దుబాయ్ పర్యటన సందర్భంగా, సిఎం రమేష్ సహకారంతో హోటల్లో సీఎం చంద్రబాబుని కలిసే అవకాశం తనకు దక్కిందని పేర్కొన్నారు.ఆ సందర్భంగా, రహదారి పనులు ఇంకా పూర్తి కాకపోవడం, నిధుల కొరత, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అలాగే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి అంశాలను వివరంగా చంద్రబాబుకి వివరించినట్లు నాగేంద్ర పేర్కొన్నారు. దీంతో సానుకూలంగా స్పందించినట్లు నాగేంద్ర పేర్కొన్నారు.సీఎం చంద్రబాబుకి శుక్రవారం సాయంత్రం జరిగిన మీట్ లో ఒక వినతిపత్రం సైతం అందించానని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సమస్యపై సానుకూలంగా స్పందించి, విషయాన్ని గుర్తించారని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో తన వెంట వెంట కాజులూరు, గొల్లపాలెం ,ప్రాంతాల నుండి ఆకుల నాయుడు , నామా సుబ్బారావు , గుబ్బల యశ్వంత్ లు పాల్గొని వారు సైతం వినతిపత్రాలు సిఎం చంద్రబాబుకు అందజేసారని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు.దీంతో విషయం తెలిసిన బంధనపూడి గ్రామ ప్రజలు కాజులూరు మండల ప్రజలతో పాటు రామచంద్రపురం నియోజకవర్గంలో నాగేంద్ర అభిమానులు పలువురు ఈసందర్భంగా అభినందించారు.

## ముడియూరు విద్యుత్ సబ్ స్టేషన్ కు టెండర్లు పిలవండి

**చమర్తి కండ్రిగ సబ్ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ ను కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం**



పిచ్చాటూరు,అక్టోబర్ 25(శ్రీచక్ర): తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజక వర్గం,పిచ్చాటూరు మండలం ముడియూరు లో ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ కు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ ను కోరారు.శనివారం తిరుపతి లోని ఏపీ ఎస్పీడీసీల్ సీఎండీ కార్యాలయానికి ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకుని సీఎండీ శివశంకర్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు మండలం చమర్తి కండ్రిగలో చివరి దశ నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన కోరారు.సత్యవేడు నియోజకవర్గంలోని 7 మండలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను,రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే, సిఎండి కి విజ్ఞప్తి చేశారు.తన వినతులకు విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు

## మోడరన్ హ్యుమానిటీ క్లబ్ 21వ యూనిట్ చైర్మన్ గా విద్యానిధి నాయుడు



రామచంద్రపురం, అక్టోబర్ 25( శ్రీచక్ర) రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణకి వడివడిగా అడుగులు పడుతున్నాయి.ఈ ప్రక్రియలో భాగంగా జి. వి. రావు శనివారం విద్యానిధి విద్యా సంస్థల అధినేత ఎ. బి. నాయుడుని అమలాపురంలో మర్యాదపూర్వకంగా కలిసారు.మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబందించిన ప్రతిపాదనను నాయుడుకు, రావు తెలియజేసారు.హ్యూమానిటీ క్లబ్ యూనిట్స్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు..రావు ప్రతిపాదనను నాయుడు ఆసక్తిగా ఆలకించారు.అనంతరం నాయుడు సానుకూలంగా స్పందించి తాను రెండు యూనిట్ల భాద్యత తీసుకోవటానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు జి. వి. రావు పేర్కొన్నారు.అలాగే నాయుడు ఆధ్వర్యంలో 60మంది సభ్యులు కూడా సభ్యత్వం తీసుకొనడానికి సుముఖత చూపారని రావు తెలిపారు..ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. “ఆకలి లేని సమాజం” అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్వాగతించి మద్దతుగా నిలుస్తారని జివి రావు ఈ సందర్బంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముంపుకు గురైన పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



రామచంద్రపురం, అక్టోబర్ 25( శ్రీచక్ర)వర్షాలు కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను మార్టేరు శాస్త్రవేత్తలు బృందం వెంకటయ్యపాలెంలో పర్యటించి పరిశీలించింది.ఈమేరకు శనివారం రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, అమలాపురం, కోఆర్డినేటర్ డా. ఎమ్. నందకిషోర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మార్టేరు శాస్త్రవేత్తలు డా. బి. సహదేవరెడ్డి, డా. ఎ ఆనంద కుమార్, డా. పి.వి రమేష్ బాబు, రామచంద్రపురం సబ్ డివిజన్ లో రామచంద్రపురం మండలంలో వెంకటాయపాలెం గ్రామాలలో పరిశీలించారు .ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పడిపోయిన వరిచేలను సహాయ వ్యవసాయ సంచాకులు బి .నాగకుమార్ తో , మండల వ్యవసాయ అధికారీ టివిఆర్ మణిదీప్ , గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి , గ్రామ కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ స్వర్ణ రకం పాలు పోసుకుని గింజ గట్టిపడే దశలో నేలకొరగడం జరిగినది. శాస్త్రవేత్తలు పంట త్వరగా కోలుకోని, నష్టాన్ని తగ్గించు కొవడానికి పలు సలహాలు సూచనలు చేసారు. ఈ క్షేత్ర పరిశీలనలో రైతులు , గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గోన్నారు .

## రేషన్ డీలర్స్ అధ్యక్షులు పడాల అకస్మిక మృతి.

### ఐతపూడిలో విషాద ఛాయలు.పలువురు సంతాపం



కాజులూరు, అక్టోబర్ 25( శ్రీచక్ర)కాజులూరు మండలం రేషన్ డీలర్స్ యూనియన్ అధ్యక్షులు ,ఐతపూడి రేషన్ డీలర్ పడాల సత్యనారాయణ అకస్మికంగా మృతి చెందినారు. ఈమేరకు శనివారం ఆయన కాకినాడలో గుండె పోటుతో మృతి చెందారు. మృతుడు సత్యనారాయణ గత 30 సంవత్సరాలు పైబడి ఐతపూడి గ్రామ రేషన్ డీలర్ గా కొనసాగుతూ సుదీర్ఘ కాలం పాటు కాజులూరు మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు గా కొనసాగుతున్నారు. ఈయనకు భార్య,ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. శుక్రవారం మృతుడు సత్యనారాయణ భార్యకు కంటి ఆపరేషన్ చేయించగా సత్యనారాయణ కాకినాడలోనే ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హూటాహూటీన ఆసుపత్రికి తరలించారు.అప్పటికే సత్యనారాయణ తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ధృవీకరించారు .సత్యన్నారాయణ మృతితో ఐతపూడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీంతో ఆయన మృతికి మండల రేషన్ డీలర్లు సంతాపం వ్యక్తం చేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్న డా. జూపల్లి తిరుమల రావు



పెద్దపల్లి, అక్టోబర్ 25 (శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా చైర్మన్, నర్సయ్య పల్లి, సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా వాసి డా. జూపల్లి తిరుమల రావుకు రియాలిటీ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమి, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో శనివారం తమిళనాడులో జరిగిన కార్యక్రమంలో " సోషియల్ సర్వీస్, లీగల్ సర్వీస్, మరియు బిజినెస్ మేనేజ్మెంట్ సర్వీస్ " రంగంలో తిరుమల రావుకు ఈ ఉన్నతమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను అందచేశారు. ఈ సందర్భంగా జూపల్లి తిరుమల రావు మాట్లాడుతూ తాను గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో ఎంతోమందికి సేవ చేస్తూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పని చేయడం జరుగుతోందన్నారు. తనకు ఇంతటి గొప్ప గుర్తింపు రావడానికి సహకారం అందించిన యూనివర్సిటీ వారికి, నా మిత్రులకు, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు..

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

### ఈనెల 30నుండి తితిదే ఆధ్వర్యంలో ధార్మిక సప్తాహం

పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితమ్మ కల్లూరు, అక్టోబర్ 25 (శ్రీచక్ర): ఆధ్యాత్మిక చింతన ప్రతి మానవుడికి అవసరమని, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి మానవుడికి శాంతి సుస్థిరతలు చేకూరుతాయని సమాజం శాంతి సౌభాగ్యాలతో విరజిల్లుతుందని పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితమ్మ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుండి 5వ తేదీ వరకు కర్నూలు నగరం, మాధవ నగర్ లోని శివ రామాలయం నందు జరుగనున్న ధార్మిక సప్తహానికి సంబంధించిన కరపత్రాలను శనివారం వారు తమ క్యాంపు కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజం ఎంత ఉపయోగించుకుంటే అంత ప్రయోజనకరమని అన్నారు. ధార్మిక సప్తాహంలో భాగంగా 30వ తేదీ తెలుగు పండితులు డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్య తృప్తదాస్, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు, డాక్టర్ ఎస్. దేవి దయానంద సింగ్, జి. బలరామాచార్య తదితరులతో కార్తిక మాస విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు, ప్రతిరోజు శివస్తోత్ర, నామ పారాయణం, నవంబర్ 2వ తేదీ ఆదివారం సాయంత్రం జ్వాలాతోరణం, 5వ తేదీ సాయంత్రం సహస్ర కార్తిక దీపోత్సవం ఏర్పాటు చేసినట్లు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివరామాలయం చైర్మెన్ జి. శేషాచలం, శ్రీశివరామాలయం కమిటీ సభ్యులు, అర్చకులు మరియు శ్రీగోదా విష్ణు సహస్రనామ సంఘం సభ్యులు మద్దికుంట రాంభూపాల్ రెడ్డి, కర్నూలు నగర సాహితీవేత్త తెలుగు భాష వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జె.ఎస్.ఆర్. కె. శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

### ఈనెల 30నుండి తితిదే ఆధ్వర్యంలో ధార్మిక సప్తాహం





నందికొట్కూరు, అక్టోబర్ 25 (శ్రీచక్ర): ఆధ్యాత్మిక చింతన ప్రతి మానవుడికి అవసరమని, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి మానవుడికి శాంతి సుస్థిరతలు చేకూరుతాయని సమాజం శాంతి సౌభాగ్యాలతో విరజిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుండి 5వ తేదీ వరకు నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్ర భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు జరుగనున్న ధార్మిక సప్తాహానికి సంబంధించిన కరపత్రాలను వారు స్థానిక ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజం ఎంత ఉపయోగించుకుంటే అంత ప్రయోజనకరమని అన్నారు. ధార్మిక సప్తాహంలో భాగంగా 30వ తేదీ డి. జగదీశ్, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాస్, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు జి వేంకట రమణయ్య తదితరులతో కార్తిక మాస విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు, ప్రతిరోజు శివస్తోత్ర, నామ పారాయణం, నవంబర్ 2వ తేదీ ఆదివారం సాయంత్రం జ్వాలాతోరణం, 5వ తేదీ సాయంత్రం సహస్ర కార్తిక దీపోత్సవం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్ర, భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సాహూరు శంకరప్ప, స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి శివప్రసాద్, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత వైద్యాధికారి మోక్షేశ్వరుడు, ఆలయ అర్చకులు చంద్రశేఖరయ్య, ధర్మప్రచారమండలి సభ్యులు అల్లె శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం పై పోలీసుల దర్యాప్తు :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, అక్టోబర్ 25 (శ్రీచక్ర): ఈ నెల 24శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయినటువంటి శివశంకర్ తో పాటు ఉన్న వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామిఏ నానిగా గుర్తించామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అతన్ని మేము పలు కోణాల్లో విచారించాము. ఎర్రిస్వామి మరియు బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరు కలిసి లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటల కు బయలు దేరారు. ఎర్రిస్వామి ని వదలడానికి తుగ్గలికి బయలు దేరాడు. ఎర్రిస్వామిని వదలడానికి వెళ్ళిన పల్సర్ బైక్ మార్గం మధ్యంలో కియా షోరూం దగ్గర గల ఊఖ పెట్రోల్ బంక్ వద్ద సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత 2.24 గంటలకు రూ. 300 పెట్రోల్ పట్టించుకుని బయలు దేరాడు. బయలు దేరిన కొద్ది సేపటికి చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి రోడ్డు కు కుడి ప్రక్కన ఉన్న డివైడర్ ను ఢీ కొట్టాడు. బైక్ నడుపుతున్న శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుకాల ఉన్న ఎర్రిస్వామి ఏ నాని చిన్న గాయాలతో బయట పడ్డాడు. ప్రమాద ఘటన స్థలం దగ్గర రోడ్డు మధ్యలో నుండి శివశంకర్ ను ఎర్రిస్వామి బయటికి లాగి శ్వాస చూడగా చనిపోయాడని అతను నిర్ధార్ధించుకునే లోపే రోడ్డు పై పడి ఉన్న బైక్ ను తీద్దామనుకునే సమయంలో అంతలోనే బైక్ ను బస్సు వచ్చి ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్ళింది.బస్సు క్రింద మంటలు రావడంతో అక్కడి నుండి ఎర్రిస్వామి ఏ నాని బయపడి తన స్వంత ఊరైనా తుగ్గలికి బయలు దేరి వెళ్ళిపోయాడు. ఈ ప్రమాద విషయం పై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. తదుపరి విచారణ దర్యాప్తును కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు.

## ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్

విశాఖపట్టణం, అక్టోబరు 25,ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి. డేటా సెంటర్లతో పాటుగా ఐటీ సంస్థలు, టూరిజం రంగాలలోనూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంతో పాటుగా అనకాపల్లి జిల్లా, విజయనగరం జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, తక్కువ ధరకే భూకేటాయింపులతో అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే పనిలో పడింది. అలాగే ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అయితే ఎక్కువ పెట్టుబడులకు, కంపెనీలకు గమ్యస్థానంగా విశాఖ నిలుస్తోంది. సాగర తీరం విశాఖపట్నంలో ఇప్పటికే పలు కంపెనీలు నెలకొల్పి ఉండటం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా విశాఖను నిర్మించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉండటంతో ఏపీలో పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా విశాఖపట్నం నిలుస్తోంది. పలు డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ ఫ్రా రంగం, ఎనర్జీ కంపెనీల రానుండటంతో విశాఖలో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తోంది.మరోవైపు తూర్పు తీరంలో డేటా స్టోరేజ్, టెక్నాలజీ రంగాలలో మేజర్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ విశాఖలో డేటా సెంటర్ నిర్మిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతంలోని తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలలో ఉన్న మూడు క్యాంపస్‌లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించడానికి గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖ డేటా సెంటర్ కోసం రూ.87,520 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిని వచ్చే ఐదేళ్లలో లక్షా 33 వేల కోట్లకు పెంచనున్నారు.సిఫీ టెక్నాలజీస్ కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపన చేశారు. మరోవైపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. భారతదేశంతో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయిలాండ్ వంటి దేశాల మధ్య వేగవంతమైన డేటా ప్రాసెసింగ్‌కు అవకాశం ఉంటుందంటున్నారు.మరోవైపు మెటా సంస్థ కూడా తన అండర్ సీకేబుల్ ప్రాజెక్ట్ వాటర్‌వర్త్ కోసం విశాఖపట్నంను ల్యాండింగ్ సైట్‌గా ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మెటా సంస్థకు గతంలో విశాఖలోని రుషికొండ ఐటీ హిల్స్‌లో ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం దాదాపు 20 ఎకరాల భూమిని కేటాయించారు. మెటా కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందు వస్తే.. ఈ ప్రాజెక్ట్ ద్వారా విశాఖకు రూ. లక్ష కోట్లు పెట్టుబడిని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం అదానీ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ పార్క్ కోసం కూడా భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు జనవరిలో పర్యావరణ అనుమతి లభించింది. దీని ద్వారా దాదాపు రూ. 20,000 కోట్ల పెట్టుబడి రావొచ్చని అంచనా.మరోవైపు ప్రముఖ ఐటీ సంస్థలు కూడా విశాఖకు క్యూ కడుతున్నాయి. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంది.

## ఈశాన్య రాష్ట్రాల్లోని బస్సులతో ప్రైవేట్ వ్యాపారం

కర్నూలు, అక్టోబరు 25, తెలుగు రాష్ట్రాల్లో అనేక ట్రావెల్స్ బస్సులు ఎన్ఎల్, డిడి, పివై, ఏఆర్ నంబర్ ప్లేట్లతో తిరుగుతుండటం చాలా మంది చూసే ఉంటారు. ఆ రాష్ట్రాల బస్సులు ఇక్కడెందుకు ఉన్నాయనే డౌట్ వస్తుంది. పన్నులు ఎగ్గొట్టడానికి, కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవడానికి చాలా ట్రావెల్స్ కంపెనీలు.. బస్సులను ఆయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయిస్తున్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తక్కువ పన్నులు, రాయితీలు ఉండటంతో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించి.. మన దగ్గర తిప్పుతున్నారు. దీనివల్ల రాష్ట్రాల పన్ను ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని ట్రావెల్స్ బస్సులకు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉండటం ఎప్పుడైనా గమనించారా? ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్.. ఇలాంటి బస్సులు ఎక్కువగా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా పాత బస్సులను ఇలాంటి రాష్ట్రాల్లో టూరిస్ట్ బస్సుల్లా రిజిస్టర్ చేయించి.. తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతున్నారు. తాజాగా కర్నూలులో ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును కూడా డామన్ డయ్యూలో రిజిస్టర్ అయింది. సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చారు. రవాణా పన్నులు తప్పించుకోవడంతో పాటు పలు కారణాల వల్ల ట్రావెల్స్ కంపెనీలు ఇలా చేస్తున్నాయి.ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా పన్ను మినహాయింపు ఉంటుంది. అందుకే తక్కువ పన్నులు ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల్లో ఇలా రాయితీలు ఇస్తారు. పర్మిట్ ఛార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఆర్థిక కార్యకలాపాలు, వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి రాయితీలను ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగించుకుంటోంది. దాన్ని ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలు సొమ్ము చేసుకుంటాయి. అందుకే ఇలాంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తాయి.తాజాగా ప్రమాదానికి గురైన బస్సును డామన్ డయ్యూలో రిజిస్టర్ చేశారు. అక్కడ ఒక్కసీటుకు కేవలం రూ.450 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే తెలుగు రాష్ట్రాల్లో రూ. 4500 చెల్లించాలి. అదే స్లీపర్ బస్సు అయితే రూ.12000 పన్ను కట్టాల్సి ఉంటుంది. అలా మొత్తంగా రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షలు కట్టాల్సివస్తుంది.ట్రక్కులకు ఆల్ ఇండియా పర్మిట్ ఉన్నట్లే.. భారత్ ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ అనేది కూడా ఉంటుంది. ఆ పర్మిట్ ఉన్న వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా తిరగొచ్చు. అందుకే ట్రావెల్స్ కంపెనీలు అయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేసిన బస్సులను.. ఏపీ-తెలంగాణ, తెలంగాణ- కర్ణాటక వంటి అంతరాష్ట్ర రూట్లలో తిప్పుతాయి. నాగాలాండ్, సిక్కింలో రిజిస్టర్ అయిన కారణంగా.. తమ బస్సుకు ఆల్ ఇండియా పర్మిట్ ఉందని చూపిస్తారు.కొన్ని ట్రావెల్స్ కంపెనీలు తప్పుడు పత్రాలు సమర్పించి.. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బస్సులను రిజిస్టర్ చేయిస్తాయి. అలాంటి ప్రాంతాల్లో ఆర్టీఓ అధికారులు కూడా కొన్ని సందర్భాల్లో కమిషన్ తీసుకుని ఇలాంటి వాటికి అనుమతిస్తారని ఆరోపణలు వస్తున్నాయి.భారత్‌లో ఆర్టీఏ నిబంధనలు వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వాహన నియంత్రణ, ఫిట్‌నెస్ చెక్, లైసెన్స్ రెన్యువల్ కఠినంగా ఉంటాయి. అందుకే ఈ రాష్ట్రాల ఆర్టీఏ నియంత్రణను తప్పించుకోవడానికి.. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉన్న బస్సులు నడుపుతారు.ఇంతకుముందు ఇలాంటి కేసుల్లో జరిగిన దర్యాప్తుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# ఏపీలో హైడ్రా తరహా సంస్థ

గుంటూరు, అక్టోబరు 25,ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే 'హైడ్రా'( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు ఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణ లభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకి వెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి.. ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకు మాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి వ్యవస్థ ఏర్పాటైతే కబ్జాలు తగ్గి.. ప్రభుత్వ స్థలాలు పూర్తిగా రక్షించబడతాయి.

## తాడోపేడోకు సిద్ధమైన చిన్ని


విజయవాడ, అక్టోబరు 25, విజయవాడ పార్లమెంటు సభ్యుడికి, తిరువూరు నియోజకవర్గం టీడీపీ నేతకు అసలు ఎప్పుడూ వివాదాలే నడుస్తున్నాయి. గతంలోనూ విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, అప్పటి టీడీపీ ఇన్ ఛార్జి దేవదత్ కు మధ్య పొసగలేదు. ఇప్పుడు కూడా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ కు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం పీక్స్ కు చేరుకున్నాయి. ఇద్దరూ తొలిసారిగా చట్ట సభల్లో అడుగుపెట్టిన వారే. కొలికపూడి శ్రీనివాస్ అమరావతి ఉద్యమంలో రైతుల పక్షాన నిలబడి ఒక పథకం ప్రకారం సామాజికవర్గం నేతగా పాపులర్ అయి తిరువూరు టిక్కెట్ దక్కించుకున్నారు. అలాగే కేశినేని చిన్ని కూడాతన సోదరుడు కేశినేని నానితో విభేదించి టీడీపీలో కీలకంగా మారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకున్నారు.అయితే గత కొన్నాళ్ల నుంచి తిరువూరులో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా వార్ నడుస్తుంది. ఏ రేంజ్ లో అంటే వేర్వేరు కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు. అయితే కొలికపూడి వరసగా తిరువూరులో వివాదాల్లో చిక్కుకోవడంతో పార్టీ నాయకత్వం అక్కడి బాధ్యతలను చక్కబెట్టే పనిని కేశినేని చిన్నికి అప్పగించింది. అప్పటి నుంచి కొలికపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో నామమాత్రంగానే మారారు. నామినేటెడ్ పదవుల నుంచి, పార్టీ పదవుల వరకూ కేశినేని చిన్ని చెప్పిన వారికే దక్కుతున్నాయి. ఇది కొలికపూడి శ్రీనివాస్ ఆగ్రహానికి కారణమయింది. అయితే నిన్న ఇద్దరూ వేర్వేరు కార్యక్రమాలకు తిరువూరులో నిర్వహించడంతో మరింత వివాదానికి దారితీసింది కొలికపూడి శ్రీనివాస్ ఏకంగా కేశినేని చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. గత ఎన్నికల సమయంలో కేశినేని చిన్ని తన నుంచి ఐదు కోట్లు డిమాండ్ చేశారని, సీటు కావాలంటే కోట్లు ఇవ్వాల్సిందేనని షరతు పెట్టారని సోషల్ మీడియా వేదికగా కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. తాను ఐదుకోట్ల రూపాయలను దశల వారీగా చిన్నికి అందించినట్లు వాట్సాప్ లో బ్యాంక్ స్టేట్ మెంట్ ను కూడా బయటపెట్టారు. తాను ఎవరెవరెవరికి ఎంత ఇచ్చారో కూడా క్లియర్ గా కొలికపూడి శ్రీనివాస్ చెప్పడంతో వివాదం రచ్చ కెక్కినట్లయింది. తెలుగుదేశం పార్టీలో ఇది హాట్ టాపిక్ గా మారింది. గతంలోనే కొలికపూడి శ్రీనివాస్ అనేక వివాదాల్లో చిక్కుకున్నప్పుడు సాక్షాత్తూ చంద్రబాబు పిలిచి మందలించారన్న వార్తలొచ్చారు... కొలికపూడికి అంత ఆర్థికస్థోమత లేదని, కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని అంటున్నారు. కొలికపూడి శ్రీనివాస్ పై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. క్రమశిక్షణ సంఘం ఎదుటకు కూడా కొలికపూడి శ్రీనివాస్ హాజరై వివరణ ఇచ్చారు. ఇక వివాదానికి ఫుల్ స్టాప్ పడిందనుక ంటున్న తరుణంలో తాజాగా జరిగి న రచ్చ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. దీంతో పార్టీ నాయకత్వం నేడు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని కొలికపూడి శ్రీనివాస్ ను ఆదేశించింది. అయితే చంద్రబాబు ఆదేశాలతో పల్లా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి రావద్దని తెలిపారు. చంద్రబాబు దృష్టి పెట్టనున్నారు. మొత్తం మీద తేలేదేందంటే కొలికపూడి తాడోపేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తత తో, సమన్వయంతో పని చేయాలి

వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్లాలి

ప్రతి శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి

దుర్భల వంతెన, రోడ్లు ఉన్నట్లయితే వెంటనే మూసివేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, అక్టోబర్ 25 (శ్రీచక్ర): మొంథా తుఫాన్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పని చేయాలన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు... కర్నూలు జిల్లాలో 27 వ తేదీన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు..ఆయా శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీ రాజ్, రోడ్లు–భవనాలు, నీటిపారుదల, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు..చెరువు గట్లు ఏమైనా బలహీనంగా ఉన్నాయా అని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ట్యాంక్ లను అన్నిటిని పరిశీలించాలన్నారు.. సుంకేసుల రిజర్వాయరు పరిస్థితి ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ల బండ్స్ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. తక్షణ స్పందన చర్యలు తీసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.. జీరో క్యాజువలిటీ జీరో డ్యామేజ్ ఉండాలన్నారు.. ప్రతి యొక్క శాఖ వారు వారి వారి శాఖల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలకి సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు..రోడ్లు, భవనాలు, కల్వర్టు, బ్రిడ్జి లు ఏ స్థితిలో ఉన్నాయని పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... జేసిబి, కటింగ్ మెషిన్ లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు...వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. వంతెనలు బాగా లేనట్లయితే వెంటనే మూసివేయాలని కలెక్టర్ ఆర్ డి ఓ లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న లోతట్టు ప్రాంతాలను ముందుగా గుర్తించాలన్నారు.. లోతట్టు ప్రాంతాలలో ఉండే జనాభా ఆధారంగా షెల్టర్, భోజనం, స్నాక్స్, ఏర్పాటు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.పిల్లలకు పాలు, బ్రెడ్ ప్యాకెట్ కూడా ఉండాలన్నారు.. అందుకు సంబంధించి రేషన్ షాప్ లను మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు.. షెల్టర్ హోమ్ లను కూడా గుర్తించి ప్రతి షెల్టర్ లో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య బృందాలను, అవసరమైన మందులు, చికిత్సా పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు.. నీటి కాలుష్యం వల్ల వ్యాధులు (డయేరియా, టైఫాయిడ్, మలేరియా) వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో క్లోరినేషన్ చర్యలు పర్యవేక్షించి, సురక్షిత తాగునీరు అందేలా చూడాలన్నారు. ఫీల్డ్ హెల్త్ సిబ్బంది (ంఔఓబ, యాఊంబ, ఓఖఊచిబ) ద్వారా గ్రామాల్లో ప్రజలకు జాగ్రత్త సూచనలు అందించాలన్నారు. వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రదేశాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ఫాగింగ్, స్ప్రేలు నిర్వహించాలన్నారు. అంబులెన్స్ సేవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గర్భవతులు ఎవరైనా డెలివరీ టైమ్ దగ్గరగా వచ్చిన వారు ఉంటే వారిని దగ్గరలో ఉండే ఆసుపత్రిలో చేర్పించేందుకు గాను అంబులెన్స్ లను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. పంటల స్థితిని పర్యవేక్షించి రైతులకు తగిన సలహాలు అందించాలన్నారు. పత్తి, ఉల్లి పంటల హార్వెస్టింగ్ కు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.అగ్నిమాపక శాఖకు సంబంధించి అవసరమైన రెస్క్యూ సిబ్బంది ని, లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు..విద్యుత్ శాఖ కు సంబంధించి అని సబ్ స్టేషన్ ల వద్ద జనరేటర్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. సబ్ స్టేషన్ లు అన్నిటిని ఒకసారి వెరిఫై చేయాలన్నారు..పశు సంవర్థక శాఖ కు సంబంధించి ఫస్ట్ ఎయిడ్ కిట్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. హౌసింగ్, గ్రామ వార్డు సచివాలయాల కు సంబంధించి ప్రజల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా పని చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా జరిగే కౌశలం, సిటిజన్ కే వై సీ, స్కూల్ ఇన్స్పెక్షన్లు, పీజీఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ తదితర యాక్టివిటీస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. స్కూల్ ఇన్స్పెక్షన్స్ కు సంబంధించి తనిఖీ చేయని సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీచేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో ను ఆదేశించారు.. అలాగే పీజీఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ లో కూడా కొన్ని మండలాలు వెనుకబడి ఉన్నాయని, వీటిపై పురోగతి చూపాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు చేపల వేటకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లైఫ్ జాకెట్, పుట్టిలు, లైఫ్ బాయ్ లను, స్విమ్మర్ వివరాలను అన్నిటిని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, జియో నెట్వర్క్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , డ్వామా పిడి వెంకటరమణయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, సిపిఓ భారతి, డిపిఓ భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య ఒంటరి



అనంతపురం, అక్టోబరు 25,నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియాకు బిగ్ షాక్.. గాయంతో స్టార్ ఆల్‌రౌండర్ దూరం!

ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌ను కోల్పోయిన టీమిండియాకు మరో బిగ్ షాక్ తగిలింది. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తొడ కండరాల గాయంతో మూడో వన్డేకు దూరమయ్యాడు. రెండో వన్డే సంద్భంగా అతని ఎడమ తొడ కండరాలు పట్టేయడంతో ఆఖరి వన్డేకు అందుబాటులో లేకుండా పోయాడు. ఈ వన్డే సిరీస్ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి ఐదు టీ20ల సిరీస్ కూడా ఆడాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో అతను గాయపడటం టీమిండియాను ఆందోళనకు గురి చేస్తోంది.ఆసీస్ గడ్డపై శుభ్‌మన్ గిల్ సారథ్యంలోనే భారత జట్టు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి సిరీస్‌ను కోల్పోయిన సంగతి తెలిసిందే. కనీసం




ఆఖరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలనే పట్టుదలతో టీమిండియా బరిలోకి దిగింది. కానీ ఈ మ్యాచ్‌కు నితీష్ కుమార్ రెడ్డితో పాటు అర్ష్‌దీప్ సింగ్ దూరమవ్వగా.. కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగారు. తొలి రెండు వన్డేల్లో విఫలమవడంతోనే నితీష్‌ను పక్కనపెట్టారని అంతా అనుకున్నారు. కానీ కాసేపటికే బీసీసీఐ నితీష్ గాయపడ్డాడని తెలియజేస్తూ ఓ ప్రకటనను విడుదల చేసింది.'రెండో వన్డే సందర్భంగా నితీష్ ఎడమ తొడ కండరాలు పట్టేయడంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అతను మూడో వన్డే సెలెక్షన్‌కు అందుబాటులో లేకుండా పోయాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తోంది.'అని బీసీసీఐ పేర్కొంది. ఈ గాయం నేపథ్యంలో నితీష్.. ఐదు టీ20ల సిరీస్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి.అయితే నితీష్‌గాయం అంత తీవ్రమైనది కాదని, టీ20 సిరీస్ నేపథ్యంలోనే రెస్ట్ ఇచ్చారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అక్టోబర్ 29(బుధవారం) నుంచి ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఆ సమయానికి నితీష్ కోలుకుంటాడని టీమిండియా భావిస్తోంది. గాయంతో హా?ర్దిక్ పాండ్యా ఈ పర్యటనకు దూరమైన సంగతి తెలిసిందే. అతని గైర్హాజరీలో నితీష్ బరిలోకి దిగడం టీమిండియాకు కీలకం. లేకుంటే టీమ్ కాంబినేషన్ దెబ్బతింటుంది. ఈ సిరీస్‌తోనే నితీస్ ఆల్ ఫార్మాట్ ప్లేయర్‌గా మారిన సంగతి తెలిసిందే. పెర్త్ వేదికగా జరిగే తొలి వన్డేకు ముందు రోహిత్ శర్మ చేతుల మీదుగా నితీష్ అరంగేట్ర క్యాప్ అందుకున్న విషయం విదితమే.

## ప్లే ఆఫ్స్ చేరిన జట్లు ఇవే.. తెలుగు టైటాన్స్ ఫైనల్ చేరాలంటే..?

ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్) సీజన్ 12 తుది దశకు చేరింది. రెండు నెలల పాటు కబడ్డీ అభిమానులను అలరించిన పీకేఎల్.. అసలు సిసలు సమరానికి రంగం సిద్దమైంది. హోరాహోరీ మ్యాచ్‌లు.. ఉత్కంఠ రేపిన సమరాలతో సాగిన లీగ్ దశ ముగియగా.. శనివారం నుంచి ప్లే ఆఫ్స్ ప్రారంభం కానున్నాయి. ఈ సీజన్‌లో మొత్తం 12 జట్టులో పోటీ పడగా.. టాప్-8లో నిలిచిన పుణేరి పల్టాన్, దబాంగ్ ఢిల్లీ, బెంగళూరు బుల్స్, తెలుగు టైటాన్స్, హర్యానా స్టీలర్స్, యూముంబా, పట్నా పైరేట్స్, జైపూర్ పింక్ పాంథర్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. గతం కంటే భిన్నంగా జరుగుతున్న ఈ




సీజన్‌లో టాప్-4లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్ మ్యాచ్‌లు ఆడనుండగా.. తర్వాతి నాలుగు జట్లు ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడనున్నాయి.పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన పుణేరి పల్టన్, దబంగ్ ఢిల్లీ మధ్య క్వాలిఫయర్-1 జరగనుండగా.. ఇందులో గెలిచిన టీమ్ నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం దక్కుతుంది. ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు.ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ -2 ఆడుతుంది. ఎలిమినేటర్-2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది. ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్-2 ఆడుతుంది. క్వాలిఫయర్-2 విజేత ఫైనల్‌కు చేరుతుంది.నాలుగో స్థానంలో నిలిచి మినీ క్వాలిఫయర్ ఆడనున్న తెలుగు టైటాన్స్.. ఇందులో విజయం సాధిస్తే ఎలిమినేటర్-3కి అర్హత సాధిస్తోంది. ఈ మ్యాచ్‌లో ఎలిమినేటర్-2 విజేతతో ఆడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే క్వాలిఫయర్-2కు అర్హత సాధిస్తుంది. ఇందులో క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో ఆడుతుంది. ఇందులో విజయం సాధిస్తే ఫైనల్ చేరుతుంది. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన తెలుగు టైటాన్స్ 18 మ్యాచ్‌ల్లో 10 విజయాలు సాధించింది.మరో 4 మ్యాచ్‌లు వరుసగా గెలిస్తే టైటిల్ కైవసం చేసుకుంటుంది. అలా కాకుండా మినీ క్వాలిఫయర్‌లో ఓడి.. ఎలిమినేటర్ -1 విజేతతో ఎలిమినేటర్-2 ఆడుతుంది. ఇందులో ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. గెలిస్తే మినీ క్వాలిఫయర్ విజేతతో ఎలిమినేటర్-3 ఆడుతోంది. ఓడితే ఇంటికి.. గెలిస్తే క్వాలిఫయర్-2కు అర్హత సాధిస్తోంది. ఇక్కడ గెలిస్తే ఫైనల్‌కు ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది.

## వన్డేల్లో రోహిత్ శర్మ 33వ సెంచరీ




సిడ్నీ : హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. సిడ్నీ పిచ్‌పై శతకం బాదాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో సెంచరీ చేశాడు. వన్డల్లో అతనికి ఇది 33వ సెంచరీ. 105 బంతుల్లో 11 ఫోర్లు, రెండు సిక్సర్లతో శర్మ సెంచరీ పూర్తి చేశాడు. 237 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్.. ఈజీగా విక్టరీ వైపు వెళ్తోంది. రోహిత్, కోహ్లీ అజేయంగా రెండో వికెట్‌కు 100 పైగా రన్స్ జోడించారు. రెండో వన్డేలో హాఫ్ సెంచరీ కొట్టిన రోహిత్, ఇక మూడో వన్డేలో సెంచరీతో ఆకట్టుకున్నాడు. బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌండరీలతో స్కోరు బోర్డును పరుగెత్తించాడు. వీలైన సందర్భంలో సింగిల్స్ తీస్తూ స్ట్రయిక్ రొటేట్ చేశాడు. కోహ్లీ హాఫ్ సెంచరీ చేశాడు.

## డైవింగ్ చేస్తూ స్టన్నింగ్ క్యాచ్.. కానీ గాయపడ్డ అయ్యర్..

సిడ్నీ : శ్రేయాస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్ పట్టాడు. కళ్లు చెదిరే రీతిలో క్యాచ్ అందుకున్నాడు. కానీ ఆ క్యాచ్ పట్టే క్రమంలో అయ్యర్ గాయపడ్డాడు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో అయ్యర్ తన ఫీల్డింగ్ ట్యాలెంట్ చూపించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో బ్యాటర్ అలెక్స్ క్యారీ భారీ షాట్‌కు ప్రయత్నించాడు. అయితే గాలిలోకి ఎగిరిన బంతి కాస్త.. థార్డ్ మ్యాన్.. బ్యాక్‌వుడ్ పాయింట్ వద్ద పడబోయింది.ఇక బ్యాక్‌వర్డ్




పాయింట్‌లో ఉన్న అయ్యర్ ఆ బంతిని అందుకునేందుకు వెనక్కి పరుగెత్తాడు. డైవింగ్ చేస్తూ అద్భుతమైన రీతిలో ఆ క్యాచ్ పట్టాడు. కానీ డైవింగ్ చేసి నేలపై పడుతున్న సమయంలో అతని మోచేయి కడుపులో బలంగా తగిలింది. ఆ బాధ తట్టుకోలేక అయ్యర్ కాసేపు అక్కడ ఇబ్బందిపడ్డాడు. ఆ తర్వాత ఫీల్డింగ్ నుంచి వెళ్లిపోయాడు. అలెక్స్ క్యారీ 24 రన్స్ చేసి ఔటయ్యాడు.

## రోహిత్ శతకం.. టీమిండియా ఘన విజయం!




ఆస్ట్రేలియా పర్యటనలో వరుస పరాజయాలకు టీమిండియా ఎట్టకేలకు చెక్ పెట్టింది. మూడు వన్డేల సిరీస్‌ను విజయంతో ముగించింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడి సిరీస్ కోల్పోయిన భారత్ ఆఖరి మ్యాచ్‌లో సమష్టిగా రాణించి 9 వికెట్ల తేడాతో ఓదార్పు విజయాన్నందుకుంది. దాంతో సిరీస్ 2-1తో ఆసీస్ కైవసమైంది. టీమిండియా సీనియర్ బ్యాటర్లలో రోహిత్ శర్మ(125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(81 బంతుల్లో 7 ఫోర్లతో 74 నాటౌట్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. తమలో ఇంకా వన్డే క్రికెట్ ఆడే సత్తా ఉందని చాటి చెప్పారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రేన్‌షా(58 బంతుల్లో 2 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(41), మాథ్యూ షార్ట్(30) విలువైన ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(4/39) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. వాషింగ్టన్ సుందర్(2/44) రెండు వికెట్లు పడగొట్టాడు.ఎఔఆ లబ ంజూ: వారి వల్లే ఈ ఓటమి: శుభ్‌మన్ గిల్ఎఔఆ లబ ంజూ: వారి వల్లే ఈ ఓటమి: శుభ్‌మన్ గిల్అనంతరం భారత్ 38.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 232 పరుగులు 69 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(24) మరోసారి విఫలమవ్వగా.. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్ ఒక వికెట్ పడగొట్టాడు. సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. బుధవారం నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది.237 పరుగుల స్వల్ప లక్ష్యచేధనలో టీమిండియాకు శుభారంభం దక్కింది. శుభ్‌మన్ గిల్(24) త్వరగానే ఔటైనా... తొలి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం లభించింది. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. 63 బంతుల్లో రోహిత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. విరాట్ కోహ్లీ తనదైన శైలిలో చెలరేగాడు. 56 బంతుల్లో కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. రోహిత్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 168 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు.

## ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు లైంగిక వేధింపులు!




ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు లైంగిక వేధింపులు ఎదురైనట్లు తెలుస్తోంది. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 కోసం భారత్‌లో పర్యటిస్తున్న ఆసీస్ మహిళల టీమ్.. ఇంగ్లండ్‌తో మ్యాచ్ కోసం ఇండోర్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఇదే వేదికగా సౌతాఫ్రికాతో ఆసీస్ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. అయితే ఆసీస్‌కు చెందిన ఇద్దరు మహిళా క్రికెటర్లను ఓ ఆకతాయి లైంగిక వేధింపులకు గురిచేసినట్లు తెలుస్తోంది. సదరు నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం.హోటల్ గది నుంచి కెఫేకు తమ ప్లేయర్లు నడిచివెళ్తుండగా నిందితుడు అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆసీస్ టీమ్ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసభ్యకరమైన పదజాలం ఉపయోగించడంతో పాటు మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితుడు అకీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇండోర్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఆసీస్ ప్లేయర్లు ఉంటున్నారు. గత గురువారం ఆసీస్ మహిళా ప్లేయర్లకు వేధింపులు ఎదురైనట్లు తెలుస్తోంది.ఇప్పటికే సెమీస్ చేరిన ఆసీస్.. టాప్ ప్లేస్‌పై కన్నేసింది. సౌతాఫ్రికాతో జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధించి అగ్రస్థానాన్ని పదిలం చేసుకోవాలనుకుంటుంది. ఆస్ట్రేలియాతో పాటు సౌతాఫ్రికా, ఇంగ్లండ్, భారత్ సెమీస్‌కు అర్హత సాధించాయి. నాలుగో ప్లేస్‌లో ఉన్న టీమిండియా అగ్రస్థానంలో ఉన్న టీమ్‌తో సెమీస్ ఆడనుంది. భారత్ తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను ఆదివారం బంగ్లాదేశ్‌తో నవీ ముంబై వేదికగా ఆడనుంది. సౌతాఫ్రికాపై తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆసీస్ విజయం సాధిస్తే సెమీస్‌లో భారత్‌తో సెమీఫైనల్ ఆడుతుంది. లేదంటే సౌతాఫ్రికా, భారత్ తలపడాల్సి ఉంటుంది.

## రఫ్ఫాడించిన హర్షిత్ రాణా.. కుప్పకూలిన ఆసీస్!

మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఆఖరి వన్డేలో భారత బౌలర్లు దుమ్మురేపారు. హర్షిత్ రాణా 4 వికెట్లతో రఫ్ఫాడించడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రేన్‌షా(58 బంతుల్లో 2 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(41), మాథ్యూ షార్ట్(30) విలువైన ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(4/39) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీయగా.. వాషింగ్టన్ సుందర్(2/44) రెండు వికెట్లు పడగొట్టాడు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు ఆసీస్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(29), మిచెల్ మార్ష్(41) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించిన అనంతరం సిరాజ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి పవర్ ప్లేలో ఆసీస్ వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. అనంతరం మాథ్యూ షార్ట్‌తో కలిసి మిచెల్ మార్ష్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. కానీ హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే మాథ్యూ షార్ట్(30)ను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేయగా.. అలెక్స్ క్యారీ(24)ని శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్‌తో హర్షిత్ రాణా ఔట్ చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అయ్యర్ పక్కటెముకలకు తీవ్ర గాయమైంది.ఓవైపు వికెట్లు పడినా మరోవైపు మ్యాచ్ రేన్‌షా 48 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని వాషింగ్టన్ సుందర్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఆ వెంటనే మిచెల్ ఓవెన్‌ను హర్షిత్ రాణా ఔట్ చేయగా.. మిచెల్ స్టార్క్‌ను కుల్దీప్ యాదవ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. నాథన్ ఎల్లిస్(16)ను ప్రసిధ్ కృష్ణ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆడమ్ జంపాతో కలిసి కూపర్ కాన్లీ కాసేపు పోరాడాడు. ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో బౌండరీలు రాబట్టాడు. అతనితో పాటు జోష్ హాజెల్ వుడ్(0)ను ఔట్ చేసిన హర్షిత్ రాణా ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

## రోజూ రాగి జావ తీసుకుంటున్నారా, అయితే ఇది తెలుసుకోవాల్సిందే..!!



రాగి జావ. దీని ద్వారా ఎన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు ఉన్నాయి. అధిక బరువుకు చెక్ చెబుతుంది. కాలేయ వ్యాధులను తగ్గిస్తుంది. ప్రతీ రోజు ఉదయం సమయంలో రాగి జావ తీసుకోవటం ద్వారా శక్తిని ఇస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా రాగిజావను తాగడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయి. అయితే, ఇదే సమయంలో షుగరు పేషెంట్స్ రాగి జావ తాగే విషయంలో నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. రాగిజావ. చాలా మంది రాగిజావను రోజూ తీసుకుంటున్నారు. అయితే, షగరు బాధితుల విషయం లో రాగి జావ పైన అనేక అపోహలు ఉన్నాయి. వీరు ఏ మోతాదులో రాగి జావ తీసుకోవటం ద్వారా ప్రయోజనం ఉంటుంది.. రాగి జావ తీసుకుంటే షుగరు పెరుగుతుందా అనే అనుమానం ఉంది. దీనికి నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. సాధారణంగా, రాగి జావ రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచదు. నిజానికి, ఇతర శుద్ధి చేసిన ధాన్యాలతో పోలిస్తే డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచి పానీయంగా చెబుతున్నారు. రాగి జావలోని గ్లూకోజ్ రక్తంలోకి చాలా నెమ్మదిగా, క్రమంగా విడుదలవుతుందని వివరిస్తున్నారు. రాగులలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ ఆహారం జీర్ణం అయ్యే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ శోషణ కూడా నెమ్మదిగా జరిగి, రక్తంలో చక్కెర స్థాయిలు ఆకస్మికంగా పెరగకుండా నియంత్రణలో ఉంటాయి. ఇక, రాగులలో ఉండే పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు జీర్ణ క్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే.. షుగరు బాధితులు జావ తయారీలో చక్కెర, బెల్లం, తేనె లేదా ఇతర కృత్రిమ స్వీటెనర్లను అస్సలు వాడకూడదు.రాగి జావలో ఉప్పు, మజ్జిగ లేదా పెరుగు కలిపి తీసుకోవడం ఉత్తమం. పెరుగు లేక మజ్జిగలో ఉండే ప్రోటీన్ మరియు కొవ్వు జావ యొక్క గ్లైసెమిక్ ప్రభావాన్ని మరింత తగ్గిస్తుంది. ఉదయం అల్పాహారంలో ఒక కప్పు అంటి సుమారు 150-200 మి.లీ మాత్రమే తీసుకోవాలి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే కార్బోహైడ్రేట్ శాతం ఎక్కువై షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం అవకాశం ఉంటుంది. రాగి జావతో పాటు లేదా దానిలో సన్నగా తరిగిన ఉల్లిపాయలు, కొత్తిమీర, వంటివి కలపడం మంచిది. రాగుల్లో కూడా కార్బోహైడ్రేట్లు ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి రోజుకు ఒక గ్లాసు చొప్పున తీసుకుంటే సరిపోతుంది. రాగి జావ డయాబెటిస్ ఉన్నవారికి దివ్య ఔషధం వలె పనిచేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## రాత్రి పూట ఈ ఆహారాలు అస్సలు తినకూడదు..! వేటిని తింటే మంచిది..?

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యత ఆహారం చాలా అవసరం. మారుతున్న జీవన శైలిలో ఆహార అలవాట్లలోనూ మార్పులు వచ్చాయి. సమయానికి తీసుకోవాల్సినది తీసుకోని కారణంగా అనేక సమస్యలు వస్తున్నాయి. ప్రధానంగా రాత్రి సమయంలో తీసుకోవాల్సిన ఆహారం లో చాలా జాగ్రత్తలు అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. 40 ఏళ్ల దాటిన వారు మరింతగా రాత్రి పూట ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. దీంతో.. అసలు రాత్రి సమయంలో ఏ ఆహారం తీసుకోవాలి... వేటికి దూరంగా ఉండాలనే సందేహాలపైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. కొందరు రాత్రి పూట తినకూడని ఆహారాలను కూడా తింటుంటారు. ఇలా చేస్తే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కొన్ని ఆహారాలను రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదు. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలనే తినాల్సి ఉంటుంది. ఇక పిండి పదార్థాలు ఉండే ఆహారాలను వీలైనంత వరకు మధ్యాహ్నం పూటే ఎక్కువగా తినాలి. పిండి పదార్థాలు ఉండే ఆహారాలను రాత్రి పూట అధికంగా



తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రోటీన్లు ఉండే ఆహారాలను కూడా రాత్రి పూట తక్కువగా తినాలి. చాలా మంది రాత్రి పూట మాంసం అధిక మొత్తంలో తింటారు. ఇది శరీరానికి చేటు చేస్తుంది. మాంసాన్ని కేవలం ఉదయం ..మధ్యాహ్నం మాత్రమే అధికంగా తినాలి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం ఏర్పడుతాయి. ఇది తెలుసుకోవాల్సిందే..!! కొవ్వు పదార్థాలను కూడా రాత్రి పూట తినకూడదు. ఆ సమయంలో వీటిని శరీరం జీర్ణం చేసుకోవడం చాలా కష్టమవుతుంది. ఇక.. రాత్రి పూట ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, గింజలు, విత్తనాలు వంటి ఆహారాలను తినవచ్చు. చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలు అయితే మంచిది. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికలు, సామలు, ఊదలు, కొర్రలు వంటి చిరు ధాన్యాలను రాత్రి పూట తింటే మేలు జరుగుతుంది. రాత్రి పూట కొవ్వు తీసిన గోరు వెచ్చని పాలలో కాస్త తేనె కలిపి తాగితే మంచిది. ంటలవతీబితిబవఎవనిబి అలాగే అల్లం రసం లేదా యాలకుల పొడిని అయినా కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఆహారంలో దాల్చిన చెక్క పొడి, సోంపు గింజల పొడి, మెంతుల పొడి, యాలకుల పొడిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. రాత్రి పూట భోజనాన్ని 7.30 లేదా 8 గంటల లోపు ముగిస్తే మంచిది. దీంతో తిండికి, నిద్రకు మధ్య విరామం ఉంటుంది. నిద్ర చక్కగా పడుతుందని ఆయుర్వేద వైద్యులు సూచనలు చేస్తున్నారు.

## ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం తింటున్నారా? ఇది తెలుసుకోవాల్సిందే..!!

ఇటీవల ఎక్కువమంది ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌లోనే అన్నం వండుతున్నారు. ఈ అలవాటు ఇప్పుడు పల్లెలకు కూడా తాకింది. ఎలక్ట్రిక్ కుక్కర్‌ను ఉపయోగించడం వల్ల సాంప్రదాయిక పద్ధతిలో వంటకు ఖర్చయ్యే సమయం, శ్రమ రెండూ తగ్గుతాయి. అయితే, ఎలక్ట్రిక్ కుక్కర్ లో వండిన ఆహారం ఆరోగ్యానికి మంచిదేనా.. నష్టం చేస్తుందా.. ఈ సందేహం అనేక మందిలో ఉంది. దీని పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. అనుకూలతలతో పాటుగా ప్రతికూలతలు ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు. ఎలక్ట్రిక్ కుక్కర్ లో అన్నం వండటం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అదే సమయంలో ఆరోగ్య పరంగా నష్టాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో ఎక్కువ సేపు అన్నం ఉడికించడం వల్ల కొన్ని ముఖ్యమైన పోషకాలు, విటమిన్లు (విటమిన్ ః, అ వంటి) కొంత మేర నష్టపోవచ్చు. వంటల్లో అల్యూమినియం పాత్రలు



వాడకపోవడమే మంచిది. ముఖ్యంగా ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం తినడం వల్ల అతి చిన్న వయసులోనే కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, నడుం నొప్పి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. లక్ట్రికల్ రైస్ కుక్కర్ పాత్ర టాక్సిన్ మెటల్‌తో తయారవుతుంది. ఇందులో అన్నం ఉడికించడం వల్ల అందులోని పోషకాలు కనుమరుగవుతాయి. నాన్ స్టిక్ కోటింగ్ ఉన్న రైస్ కుక్కర్లను అస్సలు వాడొద్దని వైద్య నిపుణులు చెడుతున్నారు. కాగా, నాన్ స్టిక్ వస్తువులను వినియోగించి వంట చేసే సమయంలో అందులోంచి ప్రమాదకరమైన కెమికల్స్ విడుదలవుతాయి. ఇవి క్యాన్సర్‌కు కారకాలుగా మారే అవకాశం ఉంది. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లను వాడకపోవడం మంచిది. రాగి సంకటి, రాగి జావ, జొన్న రొట్టెలు, కొర్రలతో అల్పాహారం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. అన్నం త్వరగా వండాలనుకున్నప్పుడు ప్రెజర్ కుక్కర్‌లో వండితే ఆరోగ్యానికి మేలు. కరెంట్ ఆధారంగా ఉడికిన ఆహారం తీసుకోకపోవడమే మంచిది. ఇక.. మట్టిపాత్రలు, లేదా స్టీల్ పాత్రల్లో అన్నం ఉడికించి తీసుకోవడం మేలు. మట్టిపాత్రల్లో అన్నం ఉడికించడం వల్ల మట్టిలోని పోషకాలు ఆహారానికి మరింత రుచిని ఇస్తాయి. ప్రెజర్ కుక్కర్‌లో అన్నం ఉడికించడం వల్ల పోషకాలు ఆవిరి రూపంలో కరిగిపోకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

## ఉసిరి మంచిదే కానీ వీరు అసలే తినొద్దు.. జాగ్రత్త!



శీతాకాలం వచ్చిందంటే మార్కెట్లో ఉసిరికాయలు అందుబాటులో ఉంటాయి. భారతదేశంలో మంచి ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే కాయలలో ఉసిరికాయలు ఒకటి. ఆయుర్వేదంలో దీనిని బాగా ఉపయోగిస్తారు. అటువంటి ఉసిరికాయలు కొంతమందికి మాత్రం దుష్ప్రభావాలను కలిగిస్తాయి. అటువంటివారు ఉసిరికాయలను తినకుండా ఉంటేనే మంచిది. ఎవరు ఉసిరికాయలను తినకూడదు? ఎటువంటి ఆరోగ్య పరిస్థితులలో ఉసిరికాయలను తినకూడదు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. వీరు ఉసిరిని తినొద్దు తక్కువ రక్త చక్కెర స్థాయిలు ఉన్నవారు ఉసిరికాయలను తినకూడదు. డయాబెటిస్ తో బాధపడేవారు ఉసిరికాయలను తినొచ్చు కానీ హైపోగ్లైసీమియా ప్రమాదం ఉన్నవారు ఉసిరికాయలను తినకుండా ఉంటేనే మంచిది. రక్తస్రావ సమస్యలు ఉన్నవారు కూడా ఉసిరి విషయంలో జాగ్రత్తగా ఉండాలి . ఉసిరిలో ఉండే యాంటీ ప్లేట్లెట్ లక్షణాల వల్ల ఇది రక్తస్రావ ప్రమాదాన్ని పెంచుతుంది. వీరు ఉసిరిని తింటే ఈ ఇబ్బందులు ఉసిరిలో ఆమ్ల స్వభావం మరియు అధిక విటమిన్ సి కంటెంట్ ఉంటుంది. ఇది కొన్నిసార్లు జీర్ణ సంబంధమైన సమస్యలకు కారణమవుతుంది. కనుక సున్నితమైన కడుపు ఉన్నవారు, జీర్ణ సంబంధమైన సమస్యలను ఎదుర్కొనే వారు ఉసిరిని తినకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ అటువంటి వారు ఉసిరిని తింటే కడుపు ఉబ్బరం, విరోచనాలు వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ంటలవతీబితిబవఎవనిబి ఈ మందులు వాడేవారు ఉసిరిని తినొద్దు ఉసిరిలో సహజంగా రక్తాన్ని పలుచబరిచే గుణం ఉంటుంది. ఇది హృదయ సంబంధమైన ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఆస్పిరిన్, క్లోపిడోగ్రెల్, వార్ఫరిన్ వంటి టాబ్లెట్లను ఉపయోగించేవారు ఉసిరిని తినకుండా ఉంటేనే మంచిది. ఈ టాబ్లెట్లను ఉపయోగించేవారు ఉసిరిని తింటే ఇది రక్తం గడ్డకట్టే సమయాన్ని పొడిగించవచ్చు. వీరిలో రక్తస్రావ సమస్య పెరుగుతుంది. మూత్ర పిండాల వ్యాధులు, అలెర్జీలు ఉన్నవారు ఉసిరి తినొద్దు ఇక యాంటీబయాటిక్ మందులు తీసుకుంటున్న వారు కూడా ఉసిరిని తినాలా వద్దా అనేది వైద్యుడిని సంప్రదిస్తే మంచిది. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది శరీరంలో ఆక్సలేట్ గా మారుతుంది. ఇది మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడానికి కారణమవుతుంది. కనుక మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఉసిరిని తినకుండా ఉంటేనే మంచిది. ఇక కొంతమంది ఉసిరిని తింటే అలర్జీలు వచ్చేవారు దీనిని తినకుండా ఉంటేనే మంచిది.




## వయసుతో పాటు జుట్టు సమస్య.. ఒత్తైన, అందమైన జుట్టు కావాలంటే ఇలా చెయ్యండి!


పొడవైన, ఒత్తైన జుట్టు అంటే ఎవరికి మాత్రం ఇష్టం ఉండదు చెప్పండి. ప్రతి ఒక్కరు పొడవైన, ఒత్తయిన జుట్టు కావాలని కోరుకుంటారు. మనకు ఎక్కువ అందాన్ని ఇచ్చేది, చూసిన వాళ్ళను ఆకర్షించేది కూడా అందమైన ఒత్తయిన జుట్టు. అటువంటి జుట్టు విషయంలో ప్రస్తుతం చాలామంది తీవ్ర ఆందోళన పడుతున్నారు. మధ్య వయస్సులో జుట్టు సంరక్షణా మార్గాలు ముఖ్యంగా మధ్య వయసుకు వచ్చేసరికి తల మీద ఉన్న జుట్టు మొత్తం పల్చబడి పోతుందని, చూడడానికి ఎబ్బెట్టుగా కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జుట్టును సంరక్షించుకునే మార్గాల కోసం అన్వేషిస్తున్నారు. ఇక అటువంటి వారి కోసం జుట్టును సంరక్షించు కొని ఒత్తుగా పెంచుకునే కొన్ని టిప్స్ ను ఇక్కడ తెలుసుకుందాం. జుట్టు పెరగాలంటే ఇలా చెయ్యాలి చాలామందిలో మధ్య వయసులో హార్మోన్ల మార్పులు, పోషక లోపాలతో జుట్టు రాలిపోతుంది. ఒత్తుగా పెరగడం కూడా ఆగిపోతుంది. అయితే ఇటువంటి వయసులో కొన్ని సహజ చిట్కాలను పాటిస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. జుట్టు పెరుగుదల కోసం తలకు రక్త ప్రసరణను మెరుగుచేసే నూనెలను జుట్టుకు అప్లై చేయాలి. రోజ్ మేరీ పుదీనా వంటి నూనెలు, కొద్దిగా ఆముదంతో కలిపి రాస్తే జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. కుదుళ్లను బలంగా ఉండేలా చేస్తాయి. పెరగాలంటే విటమిన్లు, ఖనిజాలు ఎంతో అవసరం. విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న ఆహారం ఆరోగ్యకరమైన జుట్టుకు కీలకంగా మారుతుంది. సాల్మన్ అక్రోట్ వంటి ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉన్న ఆహారాలు జుట్టు ఆరోగ్యానికి మద్దతుని ఇస్తాయి. విటమిన్ ఎ, సి, డి, ఈ జుట్టు బలాన్ని పెంచడంలోనూ,



జుట్టు నిగారింపును నిర్వహించడం లోనూ కీలకంగా పనిచేస్తాయి. ఇలా చేస్తే కూడా ఒత్తుగా, ఆరోగ్యంగా జుట్టు జుట్టు ఆరోగ్యం కోసం అలోవెరా ఎంతో బాగా పనిచేస్తుంది. ఇది కుదుళ్ళను బలోపేతం చేస్తుంది. జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. అలోవెరా జెల్ ను నేరుగా తలకు రాసి ఓ గంట పాటు ఉంచి ఆ తర్వాత కడుక్కుంటే జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక జుట్టు ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా తాకు మసాజ్ చేసుకోవడం మంచిది. సహజ పద్దతులతో జుట్టు ఆరోగ్యం.. ట్రై చెయ్యండి తలకు మసాజ్ చేసుకోవడం ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు, కుదుళ్లను ప్రేరేపించడానికి, ఒత్తిడిని నివారించడానికి దోహదం చేస్తుంది. ఈ సహజ పద్ధతులను దినచర్యలో భాగంగా చేసుకుంటే మధ్య వయసులో కూడా ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదల సాధ్యమవుతుంది.




# హీరోయిన్ గా బిగ్ బాస్ బ్యూటీ కొత్త మూవీ!






అదృష్టం ఎప్పుడు ఏ రూపంలో తలుపు తడుతుందో కష్టం. అయితే ఆ అదృష్టం పట్టినప్పుడే మనల్ని మనం నిరూపించుకోవాలి. ఈ క్రమంలోనే తాజాగా ఒక బిగ్ బాస్ బ్యూటీ కి ఏకంగా హీరోయిన్ గా అవకాశం లభించింది. ఏకంగా మూడు భాషల్లో ఈ సినిమా విడుదల కాబోతోంది అని తెలిసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ అదృష్టవంతురాలు ఎవరో కాదు బిగ్ బాస్ తెలుగు సీజన్ సెవెన్ లో తన పెర్ఫార్మన్స్ తో అందరిని ఆకట్టుకొని.. రెండుసార్లు ఎంట్రీ ఇచ్చిన రతిక రోజ్. ఇకపోతే ఒక వర్గం ఆడియన్స్ ను ఈమె మెప్పించినా.. చాలావరకు ఈమెపై నెగటివిటీ పెరిగిపోయిందనే చెప్పాలి. కారణం ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. అందరికీ చిరాకు తెప్పించింది. అలా హౌస్ లో నెగెటివిటీ మూటగట్టుకుని బయటకు వచ్చిన ఈమె అదే సమయంలో తండ్రిని కోల్పోయి ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంది. ఇకపోతే ఈమధ్య చిన్నచితక పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా హీరోయిన్గా నటించే అవకాశాన్ని అందుకుంది.అదే 'ఎక్స్ వై' చిత్రం. సీవీ కుమార్ దర్శకత్వంలో బ్రానా, అనిజ్ ప్రభాకర్, శ్రీధర్ తదితర లో కీలకపాత్రలు పోషించారు. శ్రీకృష్ణ పిక్చర్స్, శ్రీ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఎంకే సాంబశివం నిర్మించిన ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ్ , మలయాళం భాషల్లో కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా మూవీ పోస్టర్ ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ఇరుది సుట్రు, పిజ్జా వంటి ప్రయోగాత్మక చిత్రాలను నిర్మించడంతోపాటు మాయావన్ చిత్రానికి దర్శకుడిగా పనిచేసి మంచి పేరు సొంతం చేసుకున్న సీవీ కుమార్ ఇప్పుడు మరో వైవిధ్యమైన కథాంశంతో ఎక్స్ వై అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఇదొక డిఫరెంట్, న్యూ కంటెంట్ మూవీ అని కచ్చితంగా ప్రేక్షకుల మన్ననలు అందుకుంటుంది అని మేకర్స్ స్పష్టం చేస్తున్నారు. రతిక రోజ్ కెరియర్ విషయానికి వస్తే.. గతంలో నారప్ప, దృశ్యం 2, నేను స్టూడెంట్ సార్ లాంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన ఈమె హీరోయిన్ అవ్వాలని ఎప్పటినుంచో కలలు కంది.. అందులో భాగంగానే బిగ్ బాస్ హౌస్ నుంచి రాగానే రాఘవేంద్రరావు సినిమాలో హీరోయిన్గా ఛాన్స్ వచ్చింది అని ఒక ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపింది. దాంతో ఆ న్యూస్ ఇంగ్లీష్ పేపర్ రావడంతో దానిని ఆమె పోస్ట్ చేస్తూ నా డ్రీమ్ నెరవేరింది అంటూ అప్పట్లో పోస్ట్ కూడా పెట్టింది. కానీ ఆ సినిమాకు సంబంధించి ఎటువంటి అప్డేట్ రాలేదు. కానీ ఇప్పుడు ఎక్స్ వై అనే కొత్త సినిమాతో హీరోయిన్గా మన ముందుకు రాబోతోంది . మరి హీరోయిన్ గా ఈ సినిమాతో రతిక ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.


# ఎల్లమ్మ ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో డైరెక్టర్..?

బలగం లాంటి సూపర్ హిట్ సినిమా తర్వాత వేణు యెల్దండి ఎల్లమ్మ అంటూ మరో పవర్ ఫుల్ సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమా కూడా విలేజ్ బ్యాక్ డ్రాప్ తోనే వస్తుంది. అంతేకాదు ఈ సినిమా పీరియాడికల్ స్టోరీగా ఉంటుందట. ఈ సినిమా కథకు కథానాయకుడిగా రకరకాల పేర్లు వినిపించాయి. ఒక హీరోతో దాదాపు షూటింగ్ మొదలు పెట్టడమే అని అనుకోగా ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు ఏర్పడ్డాయి. ఫైనల్ గా మ్యూజిక్ డైరెక్టర్ రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాతో తెరంగేట్రం చేస్తున్నారు. ఈ కథను ఆయన చేయాలని ఉంది కాబట్టే ఇన్ని రోజులుగా.. ఇన్ని ట్విస్ట్ లతో కొనసాగిందని చెప్పొచ్చు.



దేవి శ్రీ ప్రసాద్ హీరోగా ఎల్లమ్మ.. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో భాగంగానే డైరెక్టర్ వేణు సినిమాకు అజయ్ అతుల్ ని మ్యూజిక్ డైరెక్టర్ గా ఫిక్స్ చేసుకుని సినిమా కోసం కొన్ని కంపోజిషన్స్ కూడా రెడీ చేయించారట. ఐతే దేవి శ్రీ ప్రసాద్ హీరోగా చేస్తూ వేరే కంపోజర్స్ మ్యూజిక్ ఇస్తారా అన్నది కాస్త డౌట్ పడాల్సిన విషయమే. ఎందుకంటే తను హీరోగా చేసే సినిమాకు డి.ఎస్.పి తన ప్రాణం పెట్టి పాటలు ఇస్తాడు. ఎందుకంటే ఈ పాటలు.. ఈ సినిమా తన కెరీర్ లో చాలా ప్రాముఖ్యంగా ఉంటాయి కాబట్టి. ం అందుకే అజయ్ అతుల్ తో మాట్లాడి.. వాళ్లని తప్పించే ప్రయత్నాల్లో ఉన్నారట మేకర్స్. ఎలాగు సినిమా షూటింగ్ స్టార్ట్ చేయలేదు కాబట్టి అది అంత పెద్ద ఇష్యూ కాకపోవచ్చు. ఐతే దేవి శ్రీ ప్రసాద్ వచ్చాడు కాబట్టే ఈ మ్యూజిక్ మార్పులు జరుగుతున్నాయి. అతను కాకుండా వేరే హీరో ఎవరు చేసినా అజయ్ అతుల్ లనే కంపోజర్స్ గా కొనసాగించే వారు. ఐతే ఈ విషయాలన్నీ డైరెక్టర్ వేణుకి కాస్త హెడేక్ గా మారినట్టుగానే ఉన్నాయి. దిల్ రాజు ఈసారి బడ్జెట్ కూడా..ఐతే సినిమా పై ఇంపాక్ట్ పడకుండా తను చేయాల్సిన పని త్వరగా మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు వేణు. బలగం తర్వాత తనపై పూర్తి నమ్మకంతో దిల్ రాజు ఈసారి బడ్జెట్ కూడా భారీగా పెట్టేస్తున్నాడట. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ హీరోగా చేస్తున్నాడు కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాలో టైటిల్ రోల్ లో మహానటి కీర్తి సురేష్ నటిస్తుంది. సినిమాలో ఆమెకు చాలా స్కోప్ ఉన్న రోల్ దొరికిందని.. సినిమా తప్పకుండా మరో అవార్డ్ విన్నింగ్ పర్ఫార్మెన్స్ స్కోప్ ఉందని తెలుస్తుంది.


# తండ్రి కాబోతున్న మరో యువ హీరో!



టాలీవుడ్‌లో ఈ మధ్య వరుసగా గుడ్ న్యూస్‌లు వినిపిస్తున్నాయి. మెగా ఇంట ఉపాసన సీమంతం వేడుకలు ఘనంగా జరగడం, వరుణ్ తేజ్ తండ్రి కావడం.. ఇలా సెలబ్రిటీల ఇళ్లలో సంతోషకరమైన వార్తలు ఫ్యాన్స్‌ను ఆనందంలో ముంచెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ సంబరాల జాబితాలోకి మరో పెద్ద ఫ్యామిలీ వచ్చి చేరింది. అదే దగ్గుబాటి కుటుంబం. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, ఆయన సతీమణి మిహిక బజాజ్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ వార్త తెలియడంతో దగ్గుబాటి ఫ్యామిలీలో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగా, నిర్మాత సురేష్ బాబు మరోసారి తాతయ్య కాబోతున్న సంబరంలో ఉన్నారట. కుటుంబ సభ్యులంతా ఈ కొత్త ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ వార్తతో టాలీవుడ్‌లో సెలబ్రేషన్స్ మూడ్ మరింత పెరిగింది. చిరంజీవి ఇంట ఉపాసన కవలలతో రెట్టింపు సంతోషం రాబోతుంటే, వరుణ్ తేజ్ ఇంట ఇప్పటికే వారసుడు వచ్చేశాడు. ఇప్పుడు రానా దంపతులు కూడా తమ మొదటి బిడ్డ కోసం ఎదురుచూస్తుండటం విశేషం. దిగ్గజ నిర్మాత డి. రామానాయుడు వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఆయన ఇద్దరు కుమారులలో, సురేష్ బాబు తనయుడిగా రానా ఇప్పటికే మంచి గుర్తింపు అందుకున్నాడు. ఈ తరం దగ్గుబాటి అబ్బాయిలలో ఫస్ట్ అతనే వివాహం చేసుకున్నాడు. విక్టరీ వెంకటేష్ కుమారుడు ఇంకా చిన్నవాడు కావడంతో, దగ్గుబాటి ఫ్యామిలీ నెక్స్ట్ జనరేషన్ రానా దంపతులతోనే ప్రారంభం కాబోతోంది. ఈ బిడ్డ రాకతో ఆ కుటుంబంలో ఒక కొత్త శకం మొదలవనుందని చెప్పొచ్చు. రానా దగ్గుబాటి కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాతగా, వ్యాపారవేత్తగా పలు రంగాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూనే, తన భార్యతో కలిసి ఎక్కువగా ముంబైలో సమయం ఈ కొత్త ఆనందం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద, దగ్గుబాటి కుటుంబంలో రాబోతున్న ఈ కొత్త సభ్యుడి కోసం ఫ్యాన్స్, ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## మొన్న రాజమౌళి.. ఇప్పుడు నీల్!

: తెలుగు సినిమా మేకర్స్ ఒకప్పుడు లొకేషన్ల విషయంలో అస్సలు రాజీ పడేవారు కాదు. పాటల కోసం, కీలక సన్నివేశాల కోసం ప్రపంచాన్ని చుట్టేశారు. స్విట్జర్లాండ్, యూరప్, అమెరికా.. ఇలా ప్రతీ అందమైన ప్రదేశాన్ని మన తెరపై ఆవిష్కరించారు. కానీ, మధ్యలో కొన్ని కారణాల వల్ల ఆ ట్రెండ్ తగ్గింది. ఎక్కువ శాతం షూటింగ్స్ ఇండోర్ సెట్స్‌కే పరిమితమయ్యాయి. అయితే, ఇప్పుడు మన దర్శక, నిర్మాతలు మళ్లీ ఆ అవుట్‌డోర్ మ్యాజిక్‌ను రీ డిస్కవర్ చేస్తున్నట్లున్నారు. ఈసారి వాళ్ల చూపు పడింది అందరూ ఊహించే యూరప్‌పై కాదు, ఒక కొత్త ఖండంపై. ఆ కొత్త హబ్ మరేదో కాదు.. ఆఫ్రికా. అవును, ఇప్పుడు టాలీవుడ్ భారీ ప్రాజెక్టుల కెమెరాలు ఆఫ్రికా వైపు తిరుగుతున్నాయి. ఇది కేవలం లొకేషన్ మార్పు కాదు, తెలుగు సినిమా విజువల్ లాంగ్వేజ్‌లోనే ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికే ప్రయత్నంలా కనిపిస్తోంది. ఇప్పటివరకు పెద్దగా చూడని డిఫరెంట్ కల్చరల్ బ్యాక్‌డ్రాప్స్‌తో ప్రేక్షకులకు ఒక సరికొత్తే వెనుక ఉండి ఉండొచ్చు. ఈ కొత్త ట్రెండ్‌ను మొదలుపెట్టింది గ్లోబల్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి. ఆయన మహేష్ బాబుతో చేస్తున్న గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమా కోసం ఇప్పటికే సౌత్ ఆఫ్రికాలో ఒక షెడ్యూల్ పూర్తి చేశారు. యాక్షన్, అడ్వెంచర్, మైథాలజీ అంశాలున్న ఈ కథకు ఆఫ్రికాలోని వైవిధ్యమైన లొకేషన్లు పర్ఫెక్ట్‌గా సరిపోతాయని జక్కన్న భావించి ఉండొచ్చు. ఈ సినిమా విజువల్స్ ఏ రేంజ్‌లో ఉండబోతున్నాయో ఊహించుకోవచ్చు. మరో మాస్ డైరెక్టర్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' కోసం నార్త్ ఆఫ్రికాలోని ట్యునీషియాలో లొకేషన్ల వేట మొదలుపెట్టారు.



# రాహుల్ అలా చేస్తారనుకోలేదు.. ఆశ్చర్యంలో రష్మిక!

: రష్మిక మందన్నా.. ప్రస్తుతం ఈ హీరోయిన్ చేతిలో ఉన్నన్ని ప్రాజెక్టులు స్టార్ హీరోల చేతిలో కూడా లేవు. అలా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న రీతిలో అవకాశాలు వచ్చినప్పుడే వాటిని వినియోగించుకుంటుంది.తన చేతి దాక వచ్చిన ఏ ఒక్క ప్రాజెక్టును కూడా రిజెక్ట్ చేయకుండా ప్రతి ఒక్క సినిమాని ఎంత కష్టమైనా సరే మూడు నాలుగు షిఫ్టులో అయినా వర్క్ చేస్తూ తిండి నిద్రా లేకుండా సినిమాల కోసమే తన టైమ్ మొత్తాన్ని కేటాయిస్తోంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది ఏకంగా ఛావా, కుబేర, సికందర్ వంటి మూడు సినిమాలతో ఇప్పటికే బాక్సాఫీస్ ని షేక్ చేసింది. ఇక ఈ మూడు సినిమాల్లో ఛావా, కుబేర రెండు కూడా బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించాయి. అటు సికందర్ మూవీ ప్లాఫ్ అయినా కూడా ఆ ప్లాఫ్ రిజల్ట్ రష్మిక సినిమాలపై ఏమి పడలేదు. ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలు చేసినప్పటికీ మరో సినిమా విడుదలయ్యింది. అలా రష్మిక బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా తో కలిసి చేసిన థామా మూవీ ఇప్పటికే విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా విడుదలైన కొద్ది రోజులకే రష్మిక నటించిన మరో మూవీ కూడా విడుదల కాబోతోంది.. అదే ది గర్ల్ ఫ్రెండ్..అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడు లు నిర్మాతలుగా..రష్మిక మందన్నా నటించిన తాజా మూవీ ది గర్ల్ ఫ్రెండ్.. కన్నడ నటుడు దీక్షిత్ శెట్టి ఇందులో ప్రధాన పాత్ర పోషించారు. ఈ మూవీకి సింగర్ చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకుడిగా చేశారు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రాహుల్ రవీంద్రన్ ని పొగుడుతూ రష్మిక ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. సింగర్ చిన్మయి నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొంది రష్మిక.. ఇందులో రాహుల్ రవీంద్రన్ గురించి మాట్లాడుతూ.. "నేను ఇప్పటివరకు చాలా సినిమాలు చేశాను.కానీ కాస్ట్యూమ్ గురించి అస్సలు ఆలోచించను. వాళ్ళు షూటింగ్ సెట్లోకి వెళ్ళగానే ఈ కాస్ట్యూమ్ వేసుకొని రా అని అంటే.. ఒక్క నిమిషం కూడా అడ్డు చెప్పకుండా వెళ్లి క్యాస్ట్యూమ్ ను ధరించి వస్తాను.కానీ ఫర్ ది ఫస్ట్ టైం రాహుల్ రవీంద్రన్ నా దగ్గరికి వచ్చి నీకు ఇష్టం ఉన్న కాస్ట్యూమ్ సెలెక్ట్ చేసుకోమని చెప్పారు. ఇక ఆయన మాటలకి నేను షాక్ అయ్యా. అసలు ఈయన ఎందుకు నన్ను సెలెక్ట్ చేసుకోమని అడుగుతున్నారు అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. అసలు రాహుల్ అలా అడుగుతారని అలా చేస్తారని నేను అనుకోలేదు. ఆయన మాటలకి మొదట నేను ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకు ఎవరూ కూడా నన్ను ఇలా అడగలేదు. మొదటిసారి రాహుల్ అలా అడిగేసరికి షాక్ లో మునిగిపోయాను "అంటూ రష్మిక రాహుల్ రవీంద్రన్ ని పొగిడింది. అయితే హీరోయిన్స్ ఎవరైనా సరే డైరెక్టర్ చెప్పిన కాస్ట్యూమ్స్ వేసుకోవాల్సి వస్తుంది. హీరోయిన్లకు ఇష్టం లేకపోయినా సరే డైరెక్టర్ చెప్పిందే చేయాలి. కానీ రాహుల్ రవీంద్రన్ మాత్రం హీరోయిన్ ని కాస్ట్యూమ్ సెలెక్ట్ చేసుకోమని చెప్పడం చాలా గ్రేట్ అని రష్మిక పొగిడింది. రష్మిక మందన్నా నటించిన ది గర్ల్ ఫ్రెండ్ మూవీ నవంబర్ 7న విడుదల కాబోతోంది.. ఈ సినిమానే కాకుండా రష్మిక రెయిన్బో, మైసా అనే లేడీ ఓరియంటెడ్ మూవీస్ లో కూడా నటిస్తోంది.అలాగే అల్లు అర్జున్ హీరోగా.. అట్లీ డైరెక్షన్లో వస్తున్న మూవీలో కూడా రష్మిక గెస్ట్ రోల్ పోషిస్తుందట. అంతేకాకుండా ఈ ముద్దుగుమ్మ చేతిలో పుష్ప-3, అనిమల్ -2 సీక్వెల్ మూవీస్ కూడా ఉన్నాయి. అలా వరుస సినిమాలతో ఏడాదికి నాలుగైదు సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది రష్మిక.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**